నవతెలంగాణ
మెదక్
1
శనివారం 12 అక్టోబర్ 2024 www.navatelangana.com


ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు



: మంత్రి దామోదర

నవతెలంగాణ-జోగిపేట : ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలకు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దసరా శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజిస్తారని.. చెడుపై.. మంచి, దుష్ట శక్తులపై.. దైవ శక్తుల విజయానికి ప్రతీకగా చేసుకునే పండుగే విజయదశమి అన్నారు. దసరా పండుగ ధనిక పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరి మధ్య స్నేహభావాన్ని పెంపొందించి సమాజం ఐక్యమత్యంతో ఉండేలా చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్య వైద్యం ప్రతి ఒక్కరికి చేరాలని తలంపుతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తూ విద్యా వైద్యా నికి పెద్దపీట వేస్తున్నదన్నారు. పేదింటి బిడ్డలకు అత్యుత్తమ విద్య అందించాలని తలంపుతో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపనల విష యాన్ని ఈ సందర్భంగా ఉదాహరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో దసరా ఉత్సవాలను జరుపుకోవాలని ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని ఆ కనకదుర్గమ్మ అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు



-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట

విజయ దశమి (దసరా) పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల జీవితంలో దసరాను మించిన పండుగ లేదన్నారు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందని, ఈ పర్వదినాన్ని ప్రజలందురు సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో చేసుకోవాలని ఆకాంక్షించారు. చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నప్పటికీ మంచితనమే చివరికి విజయం సాధిస్తుందని, ఇదే దసరా మనకి గుర్తు చేస్తుందన్నారు. చెడు మీద మంచి విజయం సాధించే రోజు విజయ దశమి అని అన్నారు.





దసరా సంబరం

- మార్కెట్లలో జనం సందడి
- మందు, మటన్, చికెన్ షాపుల్లో యమ గిరాకి
- నేడు జమ్మికుతో అలయిబలై పలకరింపులు
- కొత్త బట్టలు, ఇతర వస్తువుల కొనుగోళ్ల జోరు
- ఊరూవాడన ఆడపడుచుల బతుకమ్మ ఆటా-పాటా
- ప్రమాదాలు, ఘర్షణలు జరగకుండా పోలీస్ పహారా

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఊరూ వాడన దసరా సంబరాల సందడి కనిపిస్తుంది. కొత్త బట్టలు, ఇతర వస్తువుల కొనుగోళ్లతో కిక్కిరిన మార్కెట్లల్లో కాస్త రద్దీ తగ్గింది. పండగకు సొంతూరెళ్లేందుకు ఎంతో యాతన పడుతూ చేరుకున్నారు. దసరా పండగంటే పిండివంటలు, మాంసాహార వంటలు, మందు పార్టీల జోరు కనిపిస్తది. నిన్నటి వరకు ఊరూవాడన బతుకమ్మ ఆటా-పాటలతో ఆడ పడుచులు వేడుక చేశారు. శనివారం దసరా పండగ జరుపుకోనుండడంతో మందు, మటన్, చికెన్ షాపుల్లో యమ గిరాకి ఉండనుంది. ఊర్లల్లో మేకపోతులు, గొర్రె పొటేళ్ల ధరలు మండిపోతున్నా జనం ఎగబడి కోసుకుంటారు. దసరా పండగ సందర్భంగా జమ్మిచెట్టుకు పూజ చేసిన తర్వాత జమ్మాకుతో కులమతాలకు అతీతంగా ఊర్లల్లో అలయిబలై పేరిట ఆప్యాయంగా పలకరించుకుంటారు. బంధుమిత్రుల్ని కలసి వేడుక చేసుకుంటారు. తెలంగాణలో ఘనంగా చేసుకునే పండుగల్లో దసరాకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది.

కిక్కిరిసిన మార్కెట్లు

దసరా పండగ సందర్భంగా వారం పది రోజుల నుంచి మార్కెట్లన్నీ కిక్కిరి పోయాయి. పండగ సందర్భంగా అనేక కొత్త వస్తువుల్ని కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ముఖ్యంగా మోటర్ వాహనాల్లో కార్లు, బైక్‌లు కొనుగోళ్ల సాగాయి. దసరా అంటే ఆయుధ పూజ కావడంతో వాహనాల్ని కొనుగోలు చేయడం, సర్వీసింగ్ చేయించడం కనిపించింది. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోళ్లకు సైతం మక్కువ చూపారు. ఇంట్లో లేని వస్తువుల్ని కొనుగోలు చేసేందుకు దసరా, దీపావళిని ఎంచుకుంటారు. కంపెనీలు, షోరూం సైతం ఆఫర్లు ప్రకటిస్తుండడంతో జనం కూడా వస్తువుల్ని కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. ముఖ్యంగా టీవీలు, ఫ్రిజ్‌లు, కూలర్లు, వాషింగ్‌మిషన్లు, సెల్‌ఫోన్స్ వంటి వ్యాపార సముదాయాలు వినియోగదారులతో కిక్కిరి కనిపించాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు, నారాయణఖేడ్, ఆందోల్, మెదక్, నర్సాపూర్, రామాయంపేట, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల వంటి పట్టణ కేంద్రాలతో పాటు ఆయా ప్రధాన మార్కెట్ సముదాయాల్లోని వివిధ రకాల వ్యాపారాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా దసరా పండగ చేసుకునే ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరిస్తారు. పేద సాద తేడా లేకుండా తమ ఆర్థిక స్తోమతకు తగ్గట్లుగా కొత్త బట్టలు కొనుగోలు చేశారు. దీంతో రెడీమెడ్ షాపులతో పాటు వస్త్రాలయాల్లో జోరుగా వ్యాపారాలు సాగాయి.

ఆడిపాడిన ఆడపడుచులు

దసరా పండగకు ముందు వచ్చే బతుకమ్మ పండగ సైతం రాష్ట్రంలో ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తారు. తెలంగాణ ఉద్యమం తర్వాత బతుకమ్మ పండగ సబ్బండ వర్గాల వాకిట్లోకి వచ్చిందనడంతో అతిశయోక్తిలేదు. ఎంగిలిపువ్వు, సద్దుల బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకేలా సాగాయి. ఆడపడుచులు ఆటాపాటలతో సంబరాల్లో మునిగితేలారు. సంగారెడ్డి ఇతర ప్రాంతాల్లో రాజకీయ బతుకమ్మలు కూడా కనిపించాయి. ప్రభుత్వ పరంగానే బతుకమ్మ ఆడేందుకు వేదికలు, నిమజ్జనం చేసేందుకు చెర్వుల్ని ఏర్పాటు చేశారు. అయితే కొన్ని చోట్ల రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు భారీ ఎత్తున బతుకమ్మల్ని తయారు చేయించి మహిళలు ఆడిపాడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

మందు, మటన్, చికెన్ గిరాకే గిరాకీ

దసరా పండగ అంటేనే తాగడం, తినడం అన్నట్లుగా సాగుతుంది. ఊర్లల్లో ఐదారుగురు కలిసి మేకలు, గొర్రె పొటేళ్లను తెచ్చుకుని కోసుకుంటున్నారు. 10, 15 కిలోల సైజ్ మేక, గొర్రెపొటేలు ధరలు రూ.12 వేల వరకు పలుకుతున్నాయి. అయినా సరే జనం ఎగబడి తెచ్చుకుని కోసుకుంటారు. వందలాది గ్రామాల్లో ఈ సారి లక్కీ డ్రా పద్ధతి కూడా కొనసాగుతుంది. రూ.100 పెట్టి కూపన్ కొంటే ప్రైజుల్ని ప్రకటించారు. ప్రథమ ప్రైజ్ 10 కిలోల మేక, ద్వితీయ, తృతీయ ప్రైజుల్ని కాటన్ బీర్ బాటిళ్లు, రెండు ఫుల్ బాటిళ్ల అంటూ లక్కీ డ్రాల జోరు సైతం ఊర్లల్లో కనిపిస్తుంది. అలాగే మటన్, చికెన్ షాపుల్లో యమ గిరాకీ ఉంటుంది. కిలో మటన్ ధర రూ.900, చికెన్ రూ.200 పైనే అమ్ముతారు. ఇక మద్యం షాపుల్లోనైతే దసరాకు రెండింతల సరుకు అమ్ముడుపోతుంది. ఇప్పటికే 80 శాతం సరుకు అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు. వైన్స్ షాపుల యజమానులు దసరా విక్రయాల్ని దృష్టిలో పెట్టుకుని రెండింతల సరుకును తెప్పించుకున్నారు. అదంతా కూడా బెల్ట్‌షాపుల్లోకి తరలించారు. వైన్స్‌లలో 25 శాతం సరుకు మాత్రమే అమ్ముతారు. మిగతాదంతా బెల్ట్ షాపులకు పంపి అమ్మిస్తున్నారు. ఎంఆర్‌పీ లైట్ బీర్ ధర రూ.150 కానీ.. బెల్ట్ షాపుల్లో రూ.170 నుంచి 180 వరకు అమ్ముతారు. ప్రతి క్వాటర్ బాటిల్‌పై అదనంగా రూ.25 తీసుకుంటున్నారు. చికెన్ సైతం పేపర్ రేట్‌ను పెంచి విక్రయిస్తారు.

పనిముట్లు, జమ్మి పూజ...

దసరా పండుగను పురష్కరించుకుని వివిధ రకాల పూజలు చేస్తుంటారు. విద్యార్థులు పుస్తకాలకు, శ్రామికులు పనిముట్లకు పూజ చేస్తుంటారు. అందరూ కలిసి జమ్మి చెట్టు వద్ద కలుస్తుంటారు. కొత్త బట్టలు ధరించి కాస్త అడవి బాట పట్టి పాలపిట్టల్ని చూస్తుంటారు. సాయంత్రం పూట జమ్మి చెట్టు వద్దకెళ్లి ఆకు తెచ్చుకుంటారు. అలా ఊరందరూ కులమతాలకు అతీతంగా అలయిబలై తీసుకుని ఆప్యాయంగా పలకరించుకుంటారు. బంధుమిత్రులను కలుస్తుంటారు. తమకు ఆత్మీయులు, మిత్రులు, బంధువులైన వాళ్లందర్నీ జమ్మి ఆకు ఇచ్చి కలుస్తుంటారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే దసరా సందర్భంగా రాజకీయ గొడవలు జరుగుతుంటాయి. అక్కడక్కడ కుల వివక్షత రూపాలు కూడా వెలుగు చూస్తాయి. ఇలాంటివి జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. అలాగే మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతుంటారు. వాటి పట్ల కూడా పోలీసులు తనఖీలు నిర్వహించాలి.

యూఈఈయూ పోరాట ఫలితమే అన్ మ్యాన్ కార్మికుల వేతనాల పెంపు



టీజీయూఈఈయూ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

యూఈఈయూ పోరాట ఫలితమే అన్ మ్యాన్ కార్మికుల వేతనాల పెంపు జరిగిందని టీజీయూఈఈయూ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ పరిధిలో 1600 మంది అన్ మ్యాన్ ఉద్యోగులు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం, సీఎండీకి మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరాపార్క్ వద్ద ఒకరోజు దీక్ష నిర్వహించామని, ప్రజాభవన్‌లో ఐఏఎస్ అధికారికి సమస్యలపై మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. దశల వారి పోరాట ఫలితంగానే అన్ మ్యాన్ వర్కర్లకు కొంతమేర జీతాలు పెరగడం సంతోషమని, గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి, కొంతమందిని మాత్రమే ఆర్టిజన్లుగా గుర్తించడం జరిగిందని, అన్మాండ్ వర్కర్స్ ను విస్మరించడం జరిగిందని అన్నారు. వీరు కూడా రెగ్యులర్ ఎంప్లాయిస్‌తో సమానంగా పనిచేస్తున్నప్పటికిని, ఈపీఎఫ్, ఈఎస్ఐ లేదని, వీరిని ఆర్టిజంగా గుర్తించలేకపోయారని, శాశ్వత ఉద్యోగులు చేస్తున్న పని చేస్తున్నారు. కాబట్టి, వీరందరిని కూడా రెగ్యులరైజ్ చేయాలని, రెగ్యులర్ అయ్యేంతవరకు ఇదే ఐక్యమత్యంతో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.

రూ.180 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం

- నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు పాఠశాలలో కల్పిస్తున్నాం
- తంగళ్ళపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు భూమిపూజ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-కోహెడ

రూ.180 కోట్లతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కాంప్లెక్స్‌కు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాలతో పాటు విద్యారంగంలో మరింత ముందుకు వెళ్ళేందుకు కృషి చేస్తానన్నారు. 28 నియోజకవర్గాలలో పాఠశాలలకు భూమిపూజ చేయాలని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తెలిపారన్నారు. విద్యా, వైద్యం, టూరిజం, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి కల్పన అన్నిటిపై దృష్టి సారించామన్నారు. జీవో 190తో నాలుగు గురుకులాలు ఒకే కాంప్లెక్స్‌గా విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాలుగవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఈ పాఠశాలలలోనే చదువుకునేలా వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 25 వేల పాఠశాలలకు రూ.1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు 19 వేల ప్రమోషన్‌లు, 35 వేల బదిలీలు చేశామని తెలిపారు. బస్వాపూర్‌లో కృషి విజ్ఞాన కేంద్ర స్థలానికి స్థల పరిశీలన చేశామన్నారు. మొదటి దశలో హుస్నాబాద్, కోడంగల్, మదిరా, మంథని, హుజూర్‌నగర్, ములుగు, ఖమ్మం, మానకొండూర్‌లలో శంఖుస్థాపన చేస్తున్నామన్నారు. ఒక్కో పాఠశాలలో 2560 మంది విద్యార్థులు, 120 ఉపాధ్యాయులు, డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ సెంటర్‌లు, ఆడిటోరియం, ఇండోర్ స్పోర్ట్స్, క్రికెట్, 5 వేలకు పైగా పుస్తకాలతో లైబ్రరీ అనుసంధానం చేసి ఉంటాయన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లకు గ్రీన్ ఎనర్జీతో సొంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేలా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో, తహశీల్దార్ సురేఖ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య సీనియర్ నాయకులు బస్వరాజు శంకర్, బందెల బాలకిషన్, వేల్పుల వెంకటస్వామి, రఫీ, చింతకింది శంకర్, దూలం శ్రీనివాస్, రాచూరి శ్రీనివాస్, గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

యూఈఈయూ పోరాట ఫలితమే అన్ మ్యాన్ కార్మికుల వేతనాల పెంపు


-టీజీయూఈఈయూ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

యూఈఈయూ పోరాట ఫలితమే అన్ మ్యాన్ కార్మికుల వేతనాల పెంపు జరిగిందని టీజీయూఈఈయూ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ పరిధిలో 1600 మంది అన్ మ్యాన్ ఉద్యోగులు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం, సీఎండీకి మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరాపార్క్ వద్ద ఒకరోజు దీక్ష నిర్వహించామని, ప్రజాభవన్‌లో ఐఏఎస్ అధికారికి సమస్యలపై మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. దశల వారి పోరాట ఫలితంగానే అన్ మ్యాన్ వర్కర్లకు కొంతమేర జీతాలు పెరగడం సంతోషమని, గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి, కొంతమందిని మాత్రమే ఆర్టిజన్లుగా గుర్తించడం జరిగిందని, అన్మాండ్ వర్కర్స్ ను విస్మరించడం జరిగిందని అన్నారు. వీరు కూడా రెగ్యులర్ ఎంప్లాయిస్‌తో సమానంగా పనిచేస్తున్నప్పటికిని, ఈపీఎఫ్, ఈఎస్ఐ లేదని, వీరిని ఆర్టిజంగా గుర్తించలేకపోయారని, శాశ్వత ఉద్యోగులు చేస్తున్న పని చేస్తున్నారు. కాబట్టి, వీరందరిని కూడా రెగ్యులరైజ్ చేయాలని, రెగ్యులర్ అయ్యేంతవరకు ఇదే ఐక్యమత్యంతో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.



14న శ్రీయశస్విని గ్రంథ పరిచయం



నవతెలంగాణ-సిద్దిపేట

పద్య సాహిత్యంలో రచనల సమూహహారం శ్రీయశస్విని గ్రంథ పరిచయం ఈనెల 14న మధ్యాహ్నం 12 గంటలకు వ్యాసమహర్షి యోగ సెంటర్‌లో కలదని నిర్వాహకులు, సమీక్ష సామ్రాజ్ మంచినీళ్ల సరస్వతి రామశర్మ, యువకవి బస్వ రాజ్ కుమార్‌లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. శ్రీయశస్విని సాహితీ సమితి, జాతీయ సాహిత్య పరిషత్, కృష్ణంవందే జగద్గురు సాహితీ సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అవధాన విద్యా పరిషత్ అధ్యక్షులు మరుమాముల దత్తాత్రేయశర్మ అధ్యక్షులుగా అష్టావధాని డాక్టర్ బోచ్కర్ ఓమ్ ప్రకాష్, అతిథులుగా సాయిప్రసాద్, సింగీతం నరసింహారావు, ఎన్నవెళ్ళి రాజమౌళి, ఉండ్రాళ్ళ రాజేశం, అష్టకాల విద్యాచరన్, కొమురవెల్లి అంజయ్య, లక్ష్మీకిరణ్ జబర్దస్త్, తోట సతీష్, వరుకోలు లక్ష్మయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహితీ ప్రియులు హాజరుకావాలని కోరారు.

బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే శుభపరిణామం



నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే నిర్వహించడం గొప్ప శుభ పరిణామమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నీలం మధు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా పూల మొక్క అందించి సీఎంకు దసరా మరియు బీసీ కులగణన అమలుపై శుభాకాంక్షలు తెలిపారు. బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజులలో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి బీసీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ పాలనను గుర్తు చేస్తూ పరిపాలన కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పా టుపడుతున్న రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రజాపాలన కొనసాగిస్తు అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షే మ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నీలం మధుకు ముఖ్యమంత్రి సూచించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు స్థల పరిశీలన



నవతెలంగాణ-పుల్కల్

రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మండలంలోని బస్వాపూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. మొదటి దశలో 28 నియోజకవర్గాల్లో చేపట్టనున్న ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలల్లో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని అందోల్, నారాయణ్ ఖేడ్ నియోజ కవర్గాలో ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ఈ స్కూళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు చెప్పారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాల శంఖుస్థాపన పనులను ప్రారంభిచాలని ఆర్అండ్‌బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులందరినీ ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ మనోజ్, ఆర్ అండ్‌బి శాఖ అధికారులు, రెవెన్యూ, అధికారులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్ట్

రూ.5.50 లక్షలు విలువ చేసే బంగారు, వెండి అభరణాలు స్వాధీనం
ఎస్పీ ఉదయ్ కుమార్



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ ఉదయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలంలోని గవ్వలపల్లి ఎక్స్ రోడ్ వద్ద చిన్న శంకరంపేట పోలీసులు శుక్రవారం ఉదయం వాహనాల తనిఖీలు చేపట్టారు. టాటా మాంజా కారులో అనుమానాస్పదంగా వెళుతున్న వారు పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేశారు. నిందితులు పారిపోతున్న క్రమంలో పోలీసులు వెంబడించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీసులు విచారించగా గత నెలలో నాలుగు దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించారు. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం గోపాల్ పేట విలేజిలో గల రామాలయం గుడిలో బంగారు వెండి అభరణాలు దోచుకున్నారు. మెదక్ జిల్లా హవేలిఘనపూర్ మండల పరిధిలో పోచమ్మరాల తండాలో తాళం వేసిన ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. చిన్న శంకరంపేట మండలంలోని కోరిపల్లి గ్రామంలో గల దుర్గామాత అమ్మవారి గుడి తాళం పగలగొట్టి అమ్మవారి వెండి కిరీటం, శతగోపం, వెండి ప్లేట్లను ఎత్తుకెళ్లారు. చేగుంట మండల పరిధిలో గల చందాయపేట గ్రామంలో హనుమాన్ దేవాలయం తాళం పగుల గొట్టి వెండితో చేసిన మీసాలు, రెండు ఇత్తడి గంటలను దోచుకెళ్ళారు. మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన అస్లాం, షేక్ ఇలియాస్, షేక్ సమీర్‌లు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ ముగ్గురు పాత నేరస్థులుగా చలామణి అవుతున్నారని తెలిపారు. అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకున్న పోలీసులను ఎస్పీ అభినందించారు. నిందితుల వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, కారు, రూ.5.50 లక్షల విలువ చేసే బంగారు వెండి ఆభరణాలను, రూ.13,700 నగదును రికవరీ చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి వెంకట రెడ్డి, సిఐ వెంకట రాజా గౌడ్, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్, రాజశేఖర్, భాస్కర్, రాజు తదితరులు ఉన్నారు.

పసికందు కిడ్నాప్ కేసు 30 గంటల్లో చేధన

- స్పెషల్ టాస్క్ టీమ్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి నుంచి ఓ పసికందు కిడ్నాప్‌నకు గురైన కేసును సంగారెడ్డి జిల్లా పోలీ సులు 30 గంటల్లోనే చేధించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్ శుక్రవారం విలేకర్ల సమావేశంలో వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రుక్సానా బేగానికి 16 ఏండ్ల క్రితం సంగారెడ్డికి చెందిన దస్తగిరితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానం. కొన్నిరోజుల క్రితం దస్తగిరి చనిపోవడంతో హైదరాబాద్‌లోని బోరబండలో రుక్సానా బేగం నివాసం ఉంటున్నది. బార్కస్ (ఓల్డ్‌సిటీ) నివాసి అయిన మహమ్మద్ సమీర్‌ను వివాహం చేసుకున్నది. అయితే సమీర్ ఆస్తిలో వాటా పొందాలనుకోగా.. పిల్లలు పుట్టే అవకాశం లేదని తెల్సుకుని సిటీలోని డెలివరీ హాస్పిట ల్స్‌లో ఎవరైనా డబ్బులకు పిల్లలను ఇస్తారేమోనని ప్రయత్ని ంచింది. అది విఫలం కావడంతో.. ఈనెల 9న సంగారెడ్డి ప్రభుత్వ దవాఖాన నుంచి ఓ పసిపాను దొంగతనం చేసి తన భర్తకు చూపించాలనుకున్నది. ఈ నేపథ్యంలో ఆమె చిన్నమ్మ కూతురు ముస్కాన్ బేగం కొత్త స్కూటీ(బర్గ్ మాన్)పై సంగారెడ్డి వచ్చింది. ముస్కాన్ చెల్లెలు జువేరియా ఫాతిమా, మరియు రుక్సానా బేగం తల్లి సయిదా బేగం బస్సులో వచ్చి ముస్లిం బుర్కాలు వేసుకొని ఆసుపత్రి వెనక డోర్ నుంచి లోపలికి వెళ్లారు. అక్కడ హాల్‌లో పడుకోబెట్టిన ఒక బేబీని సయిదా బేగం దొంగిలించుకొని రాగా.. స్కూటీ, ఆటోలో బోరబండా తీసుకెళ్లారు. ఆసుపత్రి నుంచి పసికందు కిడ్నాప్‌నకు గురైనట్లు సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకుని, బాధిత మహిళను పరామర్శించారు. కిడ్నాప్‌నకు గురైన పాపను గుర్తించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బృందాలు.. టెక్నికల్ (ఐటి సెల్) టీం సహాయంతో సీసీటీవి ఫుటేజ్ ఆధారంగా, ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి.. నిందితులు బొరబండలో ఉన్నట్లు గుర్తించి పట్టుకుని విచారణ చేసున్నట్టు డీఎస్పీ తెలిపారు. కిడ్నాప్‌నకు గురైన పాపను తన తల్లి చెంతకు చేర్చ డంతో తల్లి సంతోషానికి అవదులు లేవని, తన కూతురిని తిరిగి తనకు అప్పగించినందుకు సంగారెడ్డి జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్పెషల్ టీం సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, సదా శివపేట ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్, పటాన్చెరు ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ శ్రీకాంత్, ఎస్ఐ విజయ్ గౌడ్, ఎస్ఐ. వినయ్, ఎస్ఐ. హరిశంకర్ గౌడ్, సీసీఎస్ టీం మరియు ఐటీ సెల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

ఆడపిల్ల దేశానికి గర్వకారణం



నవతెలంగాణ-గజ్వేల్ : ఆడపిల్ల దేశానికి గర్వకారణమని, సమాన అవకాశాలు కల్పించి వివక్షలేకుండా ఎదగనిద్దామని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు తెలిపారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాలికల స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. బాలికలు, యువతులు వారివారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబిం బించేలా ఈ దినోత్సవ వేడుకలు జరుగుతాయన్నారు. సమాన అవకాశా లు కల్పించి వివక్షలేకుండా బాలికలను ఎదగనిచ్చేందుకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.

మల్లన్న ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-కొమురవెల్లి : మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణపతి పూజతో ప్రారంభం చేసి మంటపదేవత ఆరాధన అమ్మవారికి విశేషంగా చతుష్షష్ట్యుపచార మహా పూజ నిర్వహించారు. అనంతరం మహాగణపతి, లక్ష్మీ గణపతి, మంటప దేవత హవనము మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి హెూమము తదనంతరం జయాది హెూమం బలిహరణ, మహా పూర్ణాహుతి అమ్మవారికి విశేషద్రవ్య సమర్పణ, కుమారి బాలాపూజ, రాజోపచారాలు మహా మంగళహారతి మహా మంత్రపుష్ప సమర్పణ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బిక్కనూర్ మఠాధిపతులు సదాశివ మహంత స్వామి, ఆలయ కార్యనిర్వహణాధికారి బాలాజీ, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

భేల్ పరిశ్రమలో ఆయుధ పూజలు

పాల్గొన్న పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబి రాజా

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురంలోని భేల్ పరిశ్రమలో శుక్రవారం ఆయుధ పూజలు ఘనంగా జరిపారు. బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబి రాజా ఈ ఆయుధ పూజలో పాల్గొన్నారు. టౌన్షిప్ ఎస్టేట్ కార్యాలయంలో ఆయుధ పూజలు నిర్వహించి అనంతరం జనరల్ ఆసుపత్రి, పీ అండ్ ఎస్ డి, ఈడి బిల్డింగ్, హెచ్ఆర్ సీఅండ్ పిఆర్‌తో పాటు పరిశ్రమలో ఉన్న కార్మికులు ఏర్పాటు చేసుకున్న అన్ని విభాగాలను ఈడి సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈడి కార్మికులకు, కార్మికుల కుటుంబాల సభ్యులందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ జీఎం హెచ్ఆర్ శ్రీనివాసరావు, ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



మండల కేంద్రమైన నిజాంపేట గ్రామానికి చెందిన కాజామొహిద్‌కు వైద్య ఖర్చు నిమిత్తం మంజూరైన రూ.60,000 సీఎం సహాయ నిధి మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి శుక్రవారం లబ్ధిదారుడి ఇంటికి స్వయంగా వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడు తూ.. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర చారి, ఉప సర్పంచ్ రామచందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



దసరా పండుగ శుభ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటున్నామన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో పండగ నిర్వహించుకోవాలని కోరారు.



రేజింతల్‌ను సందర్శించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామాన్ని ఎంపీడీఓ రాజశేఖర్ శుక్రవారం సందర్శించారు. పంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సెక్రటరీలకు సూచించారు. పారిశుధ్యం, తాగినీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇంటి పన్ను సక్రమంగా వసూ లు చేయాలని సూచించారు. ఆయనతోపాటు ఎంపీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి అరుణ జ్యోతి తదితరులు ఉన్నారు.

పెద్దాపూర్ కాళికామాత ఆలయాన్ని దర్శించుకున్న సీడీసీ చైర్మెన్

నవతెలంగాణ-సదాశివపేట



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో గల కాళికమాత ఆలయాన్ని సీడీసీ చైర్మెన్ గడీల రాంరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు ఆలయం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.21వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మెన్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సిద్ధన్న, మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు పి కొమురయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎం మల్లేశం, బిక్షపతి, సందీప్ గౌడ్, ఎం ప్రకాష్, వి కృష్ణ,అరుణ్ యాదవ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన సెక్రటరీలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నూతన సెక్రటరీలు శుక్రవారం విధుల్లో చేరారు. హుసేల్లి సెక్రటరీగా గాలయ్య స్వామి, ఇబ్రహీంపూర్ సెక్రటరీగా లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరించినట్టు ఎంపీడీవో రాజశేఖర్ తెలిపారు.

కొడేకల్‌లో వాలీబాల్ టోర్నమెంట్



నవతెలంగాణ-జోగిపేట

బతుకమ్మ, దసర పండుగలను పురస్కరించుకొని ఆందోల్ మండల్ కోడేకల్ గ్రామంలో శుక్రవారంత్రిషమ్మ యువసేన ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాణిక్యం సహకారంతో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్,. శ్రీనివాస్ రెడ్డి,భోజ రెడ్డి,లక్ష్మణ్, ఎన్ఎస్‌యుఐ గ్రామ అధ్యక్షులు వసంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ర్యాంకులు సాధించిన వారికి సన్మానం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



డీఎస్సీలో సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు గ్రామానికి చెందిన నర్మాల కృష్ణ జిల్లా మొదటి ర్యాంకు, బి.మహేశ్వర్ మూడో ర్యాంకు సాధించడం అభినందనీయమని డీవైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మైపాల్ అన్నారు. ఈ మేరకు వారిని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మైపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులను సమాజ మార్పులో భాగస్వామ్యం చేసే విధంగా విద్యాబోధనలు చేయాలన్నారు.కార్యక్రమంలో రిపోర్టర్ అరుణ్, డీవైఎఫ్ఐ నాయకులు మహేష్, దినకర్, కాశీనాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత మండపాలకు సందర్శకుల తాకిడి



నవతెలంగాణ-మనూర్

శరన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మనూర్, దవ్వూరు, బోరంచ బాధలగావ్, బెల్లాపూర్ తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలకు శుక్రవారం సందర్శకుల తాకిడి పెరిగింది. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో అలంకరణ చేసి పూజలు చేసి.. మొక్కులను చెల్లించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కెదిగంబర్ రెడ్డి, అంజిరెడ్డి సంగన్న రాజు తదితరులు ఉన్నారు.

దుర్గా భవాని మాత మండపం వద్ద అన్నదానం

నవతెలంగాణ-పుల్కల్

మండలం పరిధిలోని సింగూర్ గ్రామంలో జై దుర్గభవాని యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతా మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కుల మతాలు, పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. దుర్గ భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నారు.

ఈనెల 22 నుంచి ఇర్ఫాని దర్గా ఉత్సవాలు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణ శివారులోని ఇర్ఫాని దర్గా ఉత్సవాలను ఈనెల 22నుంచి ప్రారంభిచనునట్టుగా పీఠాధిపతి అహ్మద్ ఉమర్ బీన్ అన్నారు. దర్గా ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 23న ఖవల్లి.. ఉంటుందన్నారు. కులమతాలకు అతీతంగా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. 22న గంధరాధన, అఖిల భారత కవి సమ్మేళనం, 23న దీపారాధన ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జోగిపేటలో ర్యాలీ

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఆధ్వర్యంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జోగిపేట పట్టణంలో శుక్రవారం పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సంగారెడ్డి జిల్లా, జోగిపేట ఖండ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

పట్టుదలతో సాధించారు..

- డీఎస్సీలో నల్లవాగు వాసికి జిల్లా మొదటి ర్యాంక్
- గురువుతోపాటు 11 మంది విద్యార్థులకూ ఉద్యోగాలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఓ లక్ష్యాన్ని పెట్టుకుని పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు అని నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన పలువురు నిరూపించారు. చదువుకు పేదరికం అడ్డుకాదని చెబుతూ.. నల్లవాగు గ్రామానికి చెందిన కృష్ణ డీఎస్సీలో ఏకంగా జిల్లా మొదటి ర్యాంకునే సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడు. అదేవిధంగా పాన్‌షాపులో పనిచేసే మరో యువకుడు, వ్యవసాయ పనులు చేసే ఇంకో యువకుడు ఇలా ఎంతో మంది ఓ వైపు కుటుంబ పోషణ కోసం కష్టడుతూనే మరోపక్క ప్రిపరేషన్ అవుతూ ఉద్యోగాలు సాధించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకోసం రాత్రింబవళ్లు కష్టపడ్డామని.. అందుకు తగిన ప్రతిఫలం లభించిందని ఈ సందర్భంగా వారు స్వీయ అనుభవాలు చెబుతున్నారు. ఎన్ని సవాళ్లు ఎదురైన లక్ష్యాన్ని మరవద్దని ఈ సందర్భంగా సూచిస్తున్నారు...

వ్యవసాయ పనులు చేస్తూనే చదివాను..



సిర్గాపూర్ మండలం నల్లవాగు గ్రామానికి చెందిన మాది చాలా నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయ పనులు చేస్తూనే ఉద్యోగానికి ప్రిపరేషన్ అయ్యాను. చదువుకునే సమయంలో ఫోన్లు, స్నేహితులు, పండుగ పబ్బాలకు దూరంగా ఉన్నాను. ఒక్కోరోజు రాత్రుళ్లు కూడా నిద్రపోకుండా చదివాను. తల్లిదండ్రుల సహకారంతో 82.4 మార్కులు వచ్చాయి.. జిల్లా మొదటి ర్యాంకు రావడం చాలా ఆనందంగా ఉంది.

– నర్మల కృష్ణ

నాకు విద్యార్థులే గురువులు



వట్‌పల్లి మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన నేను.. గత పదేండ్ల నుంచి అరుణ భాయ్ డైట్ కాలేజీ జహీరాబాద్‌లో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నాను. నాతోపాటు నా విద్యార్థులు సుధారాణి, శివ ప్రశాంత్ గౌడ్, అరవింద్, పండరి, సత్యనారాయణ, సందీప్ రెడ్డి, అరుణ్ కుమార్, అన్నపూర్ణ, తుకారాం, నవీన్‌లు మొత్తంగా 11 మందికి డీఎస్సీ ఉద్యోగాలు వచ్చాయి. నాకు జిల్లా మూడో ర్యాంకు రావడం చాలా గర్వకారణంగా ఉంది. నా విద్యార్థులు కూడా ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉన్నది.

– బోయిని మహేశ్వర్

మాది నిరుపేద కుటుంబం



మనూరు మండలం తోర్నాల గ్రామానికి చెందిన మాది నిరుపేద కుటుంబం. నాకు ఆదర్శం మా గురువు మహేశ్వర్ సార్. వ్యవసాయ పనులు చేసుకుంటూ ప్రిపేర్ అయ్యాను. ఉద్యోగం కోసం రాత్రిపగలు కష్టపడ్డాను. ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నది.

– కొతారి పండరి

పాన్‌షాప్ నడిపే వాళ్ళం..

నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన నేను.. నా కొడుకుతో కలిసి నారాయణఖేడ్‌లో పాన్‌షాప్ నడిపే వాడిని. డీఎస్సీ కొట్టాలని పట్టుదలతో చదివాను. నాకు ఉద్యోగం రావడంతో.. మా కుటుంబ సభ్యులు చాలా సంతోషంగా ఉన్నారు.

– నందల సత్యనారాయణ



దుర్గామాత మండపాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్, మార్డి గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గమాత విగ్రహాలను నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మార్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, తాజా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ చిట్టిబాబు దంపతుల ఆధ్వర్యంలో మహా కుంకుమార్చన

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద రుద్రసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాభవాని మండపంలో అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, రాధిక దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మహా కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవి భవాని వద్ద ప్రత్యేక పూజా కర్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్ర యువసేన నాయకులు పవన్, సంతోష్, భాను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ పోలీసుల పనితీరు బాగుంది

మల్టీ జోన్-2 ఐజి వి.సత్యనారాయణ

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ పోలీసుల పని తీరు బాగుందని.. నేషనల్ లోక్ అదాలత్‌లో సైబర్ క్రైమ్‌కు సంబంధించి జిల్లాకు మూడో స్థానం రావడంలో అమీన్‌పూర్ పోలీసులదే కీలక పాత్ర అని మల్టీ జోన్-2 ఐజి వి.సత్యనారాయణ అన్నారు. అమీన్‌పూర్ పోలీసు స్టేషన్‌ను సందర్శించి శుక్రవారం ఆయన సందర్శించారు. ముందుగా వందనం స్వీకరించి, పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అమీన్‌పూర్ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన మిని కమాండ్ కంట్రోల్‌ను ప్రారంభించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. రిసెప్షన్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, ప్రతి పిటిషన్ ను ఆన్లైన్ చేయాలని, పోలీసు స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. స్టేషన్ రికార్డులను ఒక్కొక్కటిగా తనిఖీ చేస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలసు కున్నారు. ఏ క్రైమ్ లో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని ఐజి తన అనుభవపూర్వక సలహాలు సూచనలు చేశారు. అమీన్ పూర్ హైదరాబాద్ పరివాహక ప్రాంతం, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కాబట్టి.. ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ ప్రాంతంలో నివాసం ఉండటానికి ఇష్టపడతారని, తరుచూ ఉద్యోగుల తాకిడి వలన అధిక ట్రాఫిక్ సమస్య ఉంటుందని,



ఈ సమస్యను అధిగమించడానికి ట్రాఫిక్ ఎంఫోర్స్ మెంట్ చేయాలని సూచించారు. అదే విధంగా అమీన్‌పూర్, పటాన్ చెర్వు మరియు బొల్లారాం పరిశ్రామిక ప్రాంతం కావడంతో ఎక్కువగా మైగ్రేట్ లేబర్ ఉంటారని, దొంగతనాలు జరగటానికి ఎక్కువగా అవకాశం ఉంటుందని, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని సూచించారు. తరుచూ వెహికిల్ చెక్కింగ్ చేస్తూ, జిల్లా గుండా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లాలో నిషేదిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదం మోపాలన్నారు. డయల్-100 కాల్స్ విషయంలో బ్లూకోర్ట్ సిబ్బంది త్వరితగతిన స్పంది ంచాలని, అతి తక్కువ కాల వ్యవధిలో నేర స్థలాన్ని చేరు కున్నట్లైతే నేరం యొక్క గ్రావిటీని తగ్గించవచ్చు అని, నేరం జరగకుండ ఆపవచ్చు అన్నారు. అధికారులు సిబ్బంది పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సత్: ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఫిర్యాది సమస్యను ఓపికగా విని, వారి సమస్య పరిష్కారం దిశగా సూచనలు చేయాలన్నారు.

ఆన్లైన్ మోసాల్లో విద్యావంతులే అధికం అని, యువత ఈజీమనీ సంపాదించాలనే దూరాశతో సైబర్ మోసగాళ్ళ వలలో పడుతున్నారని.. అలా జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హైడ్రా పేరుతో, ఎస్ఓసీ పేరుతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు బేష్ అని, సిబ్బంది కొరతతో కొంతవరకు ఇబ్బందులు ఉన్న రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి కృషి చేస్తామని ఐ.జి. వివరించారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సమాచారం తెలిసినట్లైతే ఎస్-న్యాబ్ నెంబర్: 8712656777కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్, అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు, పటాన్ చెర్వు డీఎస్పీ రవీందర్ రెడ్డి, అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్స్ సదా నాగరాజు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, ఎస్ఐలు విజయ్, సోమేశ్వరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ఘనంగా నవరాత్రి వేడుకలు





నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో విద్యార్థులు బతుకమ్మ, నవరాత్రి సంబరాలను 'జష్న్-ఎ-బహారా' పేరిట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు పూల పండుగ స్ఫూర్తితో అందమైన సాంప్రదాయ పూల అలంకరణలను రూపొం దించారు. ఆ తరువాత రంగోలి పోటీలో ఉత్సాహభరితంగా పాల్గొని తమ సృజనాత్మకతను క్లిష్టమైన రంగోలీ డిజైన్ల ద్వారా ప్రదర్శించి, పండుగ వాతావరణాన్ని సృష్టించారు.

ఉత్సాహంగా ప్రపంచ ఆర్కిటెక్చర్ దినోత్సవం..

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్-లో శుక్రవారం 'ప్రపంచ వాస్తుశిల్పుల దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహభరితంగా, సందడిగా నిర్వహించారు. పర్యావరణంతో పాటు జన సమూహాలకు సేవలందించ డంలో ఆర్కిటెక్చర్ పోషిస్తున్న కీలక పాత్రను గుర్తించే లక్ష్యంతో దీనిని జరుపుకున్నారు. భవనాల రూపకల్పన, పట్టణ ప్రణా ళికలో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనలను వెలికి తీసి, వాటిని ఇతరులతో పంచుకోవడాన్ని ప్రోత్సహించా రు. ఆర్కిటెక్చర్ విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రదర్శించే అద్భుతమైన ఫోటోగ్రఫీ ప్రదర్శనతో ఈ వేడుకలు ఆరంభమ య్యాయి. హైదరాబాద్ చుట్టుపక్కల నుంచి సేకరిం చిన అద్భుత నిర్మాణాల ఛాయా చిత్రాలను ప్రదర్శించారు. కనులకు ఇంపుగా ప్రదర్శించే నైపుణ్యాలను ఈ ప్రదర్శన తేటతెల్లం చేయడమే గాక, వాటి క్లిష్టమైన వివరాలను, అద్భుత నిర్మాణ పనితీరు, పరిసరాలతో దానికున్న అను బంధాన్ని ఆ చిత్రాలు ప్రస్ఫుటీకరించాయి. ఈ ప్రదర్శన తరువాత, 'పట్టణ ప్రణాళిక, మహిళల భద్రత' అనే అంశంపై చర్చాగోష్ఠిని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. దీన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ తపతి తపస్విత భంజా, విద్యార్థి బృందం శివాని, ముస్కాన్, అనుశ్రీ, భవ్య సమన్వయం చేశారు.

పోలీసు తుపాకులకు ఆయుధ పూజ

నవతెలంగాణ-ఝరాసంగం

కేసులు.. వివాదాలతో ఎప్పుడు హడావిడిగా ఉండే పోలీస్ స్టేషన్ లో ఒక్కసారిగా పండగ వాతావరణం నెలకొంది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో తుపాకులకు, పిస్తళ్లకు కుంకుమ బొట్లు పెట్టి గుమ్మడికాయతో హారతినిచ్చారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఒత్తిళ్లకులోను కాకుండా సిబ్బంది విధులు



నిర్వహించాలని ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీరంగూడ గుట్టపై నేడు రావణ దహనకాండ

నవతెలంగాణ-పటాన్‌చెరు



నేడు (శనివారం) అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంకూడా గుట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగే రావణ దహన కాండ కార్యక్రమాన్ని పన్నులారా వీక్షించాలని అమీన్పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మరియు ఏనుగు శ్రీనివాస్ రెడ్డిలుప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయ ప్రాంగణంలో దసరా నవరాత్రులు సందర్భంగా నేడు రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కొన్నేండ్లుగా ఆనవాయితీగా వస్తున్న ఈ కార్యక్రమాన్ని ఈసారి కూడా అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయని మధుప్రియ బృందం ఆటపాటలతో అలరించ నున్నట్టు తెలిపారు. ఈ రావణ దహన కాండ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

సమాచారం ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సమాచారం ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోవాలని స.హా కార్యకర్త ఎం.శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌కి పోస్టల్ ద్వారా అప్పీలు పత్రాలు పంపించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. సమాచారం హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకొని.. దరఖాస్తులో కోరిన పూర్తి సమాచారం ఇప్పించాలని కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు జిల్లాకు మంజూరైనా నిధులు.. వాటి జమ, ఖర్చుల వివరాలతో పాటు, పలు భూ రికార్డ్‌లు, ధరణి దరఖాస్తుల సమాచారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తు చేసి గడువు ముగిసినా.. సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బస్తీ దవాఖానల నిర్మాణం, ఖర్చు, ప్రగతి నివేదికల సమాచారం కోరగా సంబంధిత అధికారులు అరకొర సమాచారం ఇచ్చారన్నారు. జిల్లా జంతు పశు సంవర్ధక కార్యాలయంలో గొర్రెల పంపిణి పథకం లబ్ధిదారుల సమాచారం, డెయిరీ, ఫామ్, పౌల్ట్రీ ఫామ్, డెయిరీ పరిశ్రమల సమాచారం కోసం కోరగా సంబంధిత అధికారులు అసంపూర్తి సమాచారం ఇచ్చార న్నారు. అదేవిధంగా మల్కాపూర్‌లో ఉన్న లేఅవుట్‌లు, గ్రామ కంఠం భూముల సమాచారం, ఇంటి నెంబర్‌ల సమా చారం కోరగా గడువు ముగిసిన సంబందించిన గ్రామ పంచాయతీ, మండల పంచాయతీ, అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసిన అధికారుల పై చట్టం ప్రకారం చర్యలు తీసు కుని దరఖాస్తులో కోరిన సమాచారం ఇప్పించాలని కోరుతూ అప్పీలు పిటిషన్‌లను పోస్టు ద్వారా సమాచార కమిషన్‌కు పంపినట్టు చెప్పారు.

అంబరాన్నంటిన సంబురాలు









నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు వద్ద చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన మహిళలు తమ బతుకమ్మలతో భారీ సంఖ్యలో సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ప్రకృతిని, పూలను పూజించే అతి గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వివిధ కాలనీవాసులు, పలువురు నాయకుల పాల్గొన్నారు.

అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మెన్ నందారం నరసింహాగౌడ్ ఆధ్వర్యంలో అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జయలక్ష్మినగర్ 12వ వార్డులో ఏర్పాటు చేశారు. వివిధ కాలనీల మహిళలు బతుకమ్మలతో తరలి వచ్చి తమ ఆట పాటలతో సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు బతుకమ్మ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ జానపద గాయకులు అలపించిన బతుకమ్మ గీతాలకు మహిళలు, చిన్నారులు బతుకమ్మలను ఆడుతూ పాడుతూ తమ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, జయలక్ష్మి నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట మండలంలోని నందికంది గ్రామంలో మాజీ సర్పంచ్ కుందేన రాజు ఆధ్వర్యంలో బతుకమ్మ పండు గను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కొన సాగాయి. ఉదయం నుంచే ప్రతి ఇంట్లో మహిళలు యువ తులు బతుకమ్మను తయారు చేశారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు, అనంతరం పసుపు కుంకుమలతో తయారుచేసిన గౌరమ్మను పూజించారు. సాయంత్రం అందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ.. చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సునీల్, మాజీ ఎంపీటీసీ సునీత సుధాకర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. .

కోహిర్ : మండలంలోని గ్లోబల్ గ్రీన్ ఖర్మాగారంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పూలను పూజించే పండుగ కేవలం బతుకమ మాత్రమే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్మాగారం యాజమాన్యం జేఎస్ రావు, నెహ్రూ రమేష్, కాళిదాస్, శైలజ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం

నవతెలంగాణ-నిజాంపేట



గురువారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని కే.వెంకటాపూర్, నార్లాపూర్, బచ్చు రాజు పల్లి, గ్రామాల్లో వరి పంటలు నేలకొరిగాయి. వరి పంట కోతకు వచ్చే సమయానికి అకాల వర్షం రావడం చాలా బాధాకరమని మండలంలోని రైతులు వాపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చేసరికి వర్షాలు రావడంతో అన్నదాతలు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

ఏడుపాయల దుర్గామాతను దర్శించుకున్న కలెక్టర్

నవతెలంగాణ-పాపన్నపేట



మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులుతో ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. కలెక్టర్ దంపతులకు ఆలయ సిబ్బంది, అర్చకులు, పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సూర్య, శ్రీనివాస్‌లు శాలువాతో కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులు దసరా కానుకల పంపిణీ



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు దసరా పండుగను ఆనందంగా నిర్వహించుకోవాలని కాళ్లకల్ మాజీ ఉపసర్పంచ్, తాజా మాజీ ఇంచార్జ్ సర్పంచ్ కాళిదాస్ పేర్కొన్నారు. కాళిదాస్ ప్రతి ఏడాది మాదిరిగానే తన సొంత నిధులతో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులను, కానుకలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు ఆనందంగా పండగలు చేసుకోవాలని ఆకాంక్షించారు.

దుర్గామాత మండపాలకు విరాళం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని గ్రామంలో చల్మెడ గ్రామంలో ఐదు దుర్గా భవాని అమ్మవార్లకుగాను రూ.15వేలు గ్రామ యువకులకు దుర్గా మాత స్వాములకు మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది గ్రామంలో దుర్గామాత విగ్రహాలను పెట్టి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాగుల బాబు, ఆకుల మహిపాల్, బొమ్మెన శ్రీనివాస్, ఆకుల రాజు, సంగెపు స్వామి, గణేష్, జీవన్, డి.మురళి, స్వాములు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్దిని అవతారంలో దుర్గామాత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో శుక్రవారం దుర్గామాత మహిషాసుర మర్దిని అవతారంలో వెలిసినది. ఉదయము అమ్మవారికి తాజా మాజీ సర్పంచ్ అమర సేనా దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గామాత అమ్మవారు అందరిని సల్లంగా చూడాలని పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు.

ఆడబిడ్డలం

తెలంగాణ తల్లి ఆడబిడ్డలం మేము
పరిమళించే పల్లె నవ్వులం మేము
తంగేడు పువ్వుల్లా తలుక్కుమంటాం
కొంటే చూపులకు గునుగోలే గుచ్చుకుంటాం
పట్టుకుచ్చుల్లా విచ్చుకుంటాం పట్టుకోబోతే జారిపోతాం
పచ్చని తోటలో గుబాళించే అత్తరు జల్లులం
"ఆడబిడ్డలం మేము అడవి బిడ్డలం"
ఆలనాపాలనా లేకున్నా ఆదరిస్తాం
అలుముకుంటాము అందాలు ఒలకబోస్తాం
రంగూ రూపు వేరైనా రకరకాలుగున్న
రాశులుగా పోస్తే రాగాల పాటలవుతాం
తీరొక్క రంగుల్ల తీర్చి పేర్చితే బతుకమ్మలై
బజారంతా బాటై సాగుతాం
పూల జాతరై ఊరేగుతాం
చేతులు జోడించి చెలిమి చేసే చెలియలమై
చెంగ్ చెంగున గంతులేసే లేడీ పిల్లల మౌతాం
కొట్లాటలు లేక కోళ్ అంటూ కోలాట పాటలం
బంతిగా చేరి బతుకమ్మలాడే ముద్దబంతులం
ఇరకాటాలు లేని ఇంటింటి ఇలవేలుపు ఇంతులం
" మేము తెలంగాణ ఆడబిడ్డలం"
మీ ఆనందాలకు ఆయువు పోయ విచ్చిన విరజాజులం
మీ సంతోషాల ముంగిళ్లకు ముగ్గులైన ముద్దమందారాలం
సకల ప్రాణుల సఖ్యత కోరే సరసపు రిక్కలం
ఆడి పాడి అలసిన అమ్మలక్కల ఆశల రెక్కలం
ఆఖరికి అమ్మ ఒడి చేరిన కలుషములను కరిగిస్తం
ప్రతి ఊరి చెరువుని మరో పూలవనంగా తీరుస్తాం
తీర్చిదిద్దుతాం... మేము మీ ఆడబిడ్డలం



వి. పద్మ,
ఉపాధ్యాయురాలు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
వెంకటాయపల్లి,
తూప్రాన్ మండలం

నవతెలంగాణ-తూప్రాన్

ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా వైద్య సేవలు అందించాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యులకు సూచించారు. మండలం పొడిచిన పల్లి పీహెచ్‌సీని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్‌ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్‌కు ఎంత మంది రోగులు వస్తున్నారని, ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.



అనంతరం కలెక్టర్ మాట్లాడారు. హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు మను సింఘ్వీకి సత్కారం

- సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తూప్రాన్

రాజ్యసభ సభ్యులు డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాష్ రామ్ చందర్ గుప్త, మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనమైన సన్మానం చేశారు. ఇటీవల రాజ్యసభ సభ్యులుగా నియమితులైన ఆయనకు హైదరాబాదులోని హోటల్ తాజ్ కృష్ణలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ చైర్మెన్ డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి ఆధ్వర్యంలో జరిగిన సత్కార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్రం నలువైపుల నుంచి ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్



ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాస్ రామచందర్ గుప్త, హాజరై ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్, డాక్టర్ అప్సర్, దొంతి యాదగిరి, తాటి విశ్వనాథ్, బలరాంరెడ్డిలతో పాటు పలువురు హాజరయ్యారు.

ఆడబిడ్డలను పూజించే సాంప్రదాయం కన్యాపూజ

నవతెలంగాణ-కొల్చారం :

నవరాత్రులలో కన్యాపూజకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. దీనిని కుమారి పూజ అని కూడా అంటారు. దుర్గాష్టమి, మహా నవమి రోజుల్లో ఆడబిడ్డలను పూజించే సంప్రదాయం ఉంది. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని పైతర గ్రామంలో మహిషాసుర మర్దిని అవతారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి కృష్ణ త్రిపాఠి ఆచార్యులు ఆధ్వర్యంలో మౌన దంపతులు కన్యాపూజ నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరంకృష్ణ త్రిపాఠి ఆచార్యులు మాట్లాడుతూ నవరాత్రులలో ఆడపిల్లలను పూజించడం ద్వారా దుర్గాదేవి చాలా సంతోషిస్తుందని తెలిపారు. అలాగే నవరాత్రి వ్రతం ఆచరించేవారు ప్రతి రోజూ కన్యాపూజ చేయవచ్చన్నారు. అలాగే కలశ స్థాపన అనంతరం ఇళ్లలో దుర్గామాతను పూజిస్తారని, ఆడపిల్లలను తల్లి దుర్గా స్వరూపంగా భావిస్తారన్నారు. అందుకే నవ రాత్రులలో ఆడపిల్లలను పూజిస్తారని, కన్యాపూజ చేసిన భక్తులకు సంతోషం, శ్రేయస్సు కలగాలని అమ్మవారు దీవెనలను అందిస్తుందని తెలిపారు. అయితే వాస్తవానికి నవ రాత్రులలో తొమ్మిది రోజులు కన్యక బాలికలను పూజించే సంప్రదాయం ఉంది. అయితే ఎక్కువగా నవరాత్రులలో అష్టమి, నవమి తిథి నాడు హవన, ఉపవాసం, కన్యాపూజను



ఎక్కువగా చేస్తారు. దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని, కన్యక అమ్మాయిని పూజించేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలని, లేకుంటే దురామాత ఆగ్రహిం చవచ్చని పండితులు చెబుతున్నారు. అయితే ఈ కన్యాపూజ నిర్వహించే అమ్మాయిల వయస్సు 1 నుంచి 9 సంవత్సరాల మధ్య వయసు ఉండాలి. కన్యకాబాలికను దుర్గా దేవి రూపంలో తయారు చేసి ఆహారం పెట్టి, పూజ చేయాలి. ఇలా చేయడం ద్వారా దుర్గామాత సంతోషిస్తుందని తెలిపారు.

కన్యా పూజ ప్రయోజనాలు..: నవరాత్రులలో కన్యాపూజ చేయడం ద్వారా, దుర్గా దేవి ప్రసన్నురాలై అనుగ్రహాన్ని అందిస్తుందట. కన్యను పూజించిన వారికి ధనము, జ్ఞానము, విద్య, అష్టలక్ష్మి, ఐశ్వర్యము, కీర్తి, సుఖము కలుగుతుందట. ఈ రోజు 1 నుంచి 9 మంది ఆడపిల్లలకు పూజలు చేసే సంప్రదాయం ఉంది. పూజించే అమ్మాయిల సంఖ్య వారిని ఎన్నిసార్లు ఆరాధిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుందన్నారు.

కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

- ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తా
- ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి
- ఇరుపార్టీ నాయకుల మధ్య తోపులాట

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో శుక్రవారం కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులనునర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమం మొదలుకాగానే ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకులు ఒక్కసారిగా గగ్గోలు పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో విఫలమైందంటూ బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. దీంతో మరింత ఆగ్రహం తో కాంగ్రెస్ నాయకులు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట



చోటుచేసుకుంది. కాంగ్రెస్ జిందాబాద్ అంటూ ఒకరు, కేసీఆర్ జిందాబాద్ అంటూ మరొకరు నినా దాలు చేసుకున్నారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై ఇరు పార్టీల నాయకులను అక్కడ నుంచి పంపించే ప్రయత్నం చేశారు. అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలుగా చెక్కులు పంపిణీ చేయకుండా ఇబ్బంది పెట్టారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇవ్వాలని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని ఆమె హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షుడు భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, మోహన్

గద్దర్ పంప్ హౌస్‌గా బోర్డు ఏర్పాటు

- మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలోని లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ దగ్గర గద్దర్ పంప్ హౌస్‌గా నామకరణం చేస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. చైర్‌పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ ప్రత్యేక చొరవతో ఈ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ భవనానికి రంగులను వేయించి మరమ్మత్తులు చేయించి అందంగా తీర్చిదిద్దారు. లిఫ్ట్ ఇరిగేషన్ భవనం ముందు ఖాళీ స్థలంలో అందమైన పూల మొక్కలను ఏర్పాటు చేసి నందనవనంగా తీర్చిదిద్దారు.

నవరాత్రుల్లో దుర్గమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తూప్రాన్

పట్టణంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా దుర్గామాత అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కౌన్సిలర్ రాము, శ్రీశైలం గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఆకుల రాజయ్య దంపతులతో పాల్గొని, లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవంలో అమ్మవారికి కుంభహారతి నక్షత్ర హారతి సమర్పించారు. గత 26 ఏడ్లుగా మహంకాళి దేవాలయంలో అమ్మవారికి దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. కమిటీ నిర్వాహకులు ఆకుల రాజయ్యను, కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్ ఘనంగా శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని



అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయిబాబా గౌడ్, జానకిరామ్ గౌడ్, నిర్వాహకులు కోటేశ్వరరావు, గడ్డం శ్రీనివాస్, కంటేయ పాలెం వేణుగోపాల్, మన్నే శ్రీనివాస్, అశోక్ గౌడ్, నిర్వాహకులు, స్వాములు, పాల్గొన్నారు.

జడ్చెరువు తండావాసికి గోల్డ్ మెడల్

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని జడ్చెరువు తండాకు చెందిన మాలోతు అంకిత్ గ్రేస్ రూటు ఫుట్బాల్ అకాడమీలో శిక్షణ తీసుకొని అస్సాం రాష్ట్రంలోనీ నాగోన్‌లో జరిగిన నేషనల్ జూనియర్ ఫుట్బాల్ ట్రోఫీలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా అంకిత్ మాట్లాడుతూ.. నాకు కోచింగ్ ఇచ్చి ప్రోత్సహించిన గురు అజార్, పీటర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఇంతటితోనే కాకుండా నేషనల్ లెవెల్‌లో ఇంకా ఎన్నో పథకాలు సాధించాలని పట్టుదలతో ఉన్నానన్నారు. మా జడ్చెరువు గ్రామానికి మెదక్ జిల్లాకు తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకొస్తానన్నారు. మండల కేంద్రానికి చెందిన యువకులు



అంకిత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయిని వెంకటేశం, జీడి తిరుపతి గౌడ్, బజార్ ప్రశాంత్ గౌడ్, గేరిగంటి బాబు, సామల రమేష్, సాకలి లింగం, సాకలి లక్ష్మణ్, మందపల్లి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

మెదక్ జిల్లా ప్రజలకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కూచన్ పల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో ఆయన మాట్లాడుతూ.. చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ చేసుకుంటున్నామని అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధిం చిన విజయం



ప్రపంచానికి చాటిందన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతిఒక్క కుటుంబానికి విజ యాలు వరించేలా దుర్గామాత దీవిం చాలని కోరుకున్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ ఆయన విజ యదశమి శుభాకాంక్షలు తెలిపారు.

ఫ్లెక్సీలను చింపి వేసిన గుర్తు తెలియని వ్యక్తులు

నవతెలంగాణ-నార్సింగి



దసరా, దీపావళి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపి వేసిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని వల్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం వల్లూరు గ్రామంలోని గాంధీ చౌరస్తా వద్ద అంబేద్కర్ యూత్ వారు ఈ నెల 8న, గ్రామ పంచాయితీ వద్ద శివాజీ యూత్ వారు 10న దసరా, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి వరకు యధావిధిగా ఉన్న ఫ్లెక్సీలు గ్రామస్తులకు శుక్రవారం ఉదయం చిరిగిన స్థితిలో కనబడ్డాయి. ఫ్లెక్సీలు చింపి వేసిన విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియ పరచగా, సిబ్బందితోపాటు వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించామని ఎస్ఐ వివరించారు. ఈ





సందర్భంగా అంబేద్కర్, శివాజీ యూత్ సభ్యులు గ్రామస్థులతో కలిసి గాంధీ చౌరస్తా వద్ద దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ నిందితులను త్వరలోనే పట్టుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళనను విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కిరణ్, నర సిం హులు, చిందం రవీందర్, నాగభూషణం, రాములు, దొడ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నారు

- ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నాయకుల ఆరోపణ

నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తన కార్యక్రమం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రెండు లక్షల రుణమాఫీ, చేసిన కార్యక్రమాలు ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అంటూ వారు ప్రశ్నించారు. పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగిన సునీత లక్ష్మారెడ్డి



నియోజకవర్గ అభివృద్ధికి ఏ మాత్రం కృషి చేయలేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఆమె విజ్ఞతకే వదిలి వేస్తున్నామని తెలిపారు. ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారని, ఎక్కడకు వెళ్లినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఆమె వైఖరి మార్చుకోకపోతే మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి. మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి. వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, కృష్ణారెడ్డి. తలారి మల్లేశం. మాసాయిపేట్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పోతిరెడ్డి శేఖర్ గౌడ్, జితేగారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంచవటి పుణ్యక్షేత్రంలోని వేద విద్యార్థులకు వస్త్రాల పంపిణీ

- మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య

నవతెలంగాణ-తూప్రాన్



మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య వేద విద్యార్థులకు శుక్రవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాల్కల్ మండలంలో రాఘవాపూర్ లోని పంచవటి పుణ్యక్షేత్రంలో వేద విద్యను అభ్యసిస్తున్న 50 మంది విద్యార్థులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశామన్నారు. పంచవటి పుణ్యక్షేత్రంలో సరస్వతి మాత, సాయి బాబా, వెంకటేశ్వర్లు, గంగా మాత, చండీ మాత, సూర్య భగవాన్ మొదలగు దేవుళ్ళ అనుగ్రహంతో, ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరారు. వేద విద్యార్థుల కొరకు సేవ చేయాలనే దృక్పథం తో దుస్తుల పంపిణీ చేశానని, భగవంతుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలిపారు.

దసరా పండగ ఉత్సవాలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలోని రామాలయం వద్ద దసరా పండగ ఉత్సవాలను నిర్వహించేందుకు మున్సిపల్ అధి కారులు ఏర్పాట్లను చేశారు. ఈ ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండగ రోజు తూప్రాన్ పట్టణ ప్రజలకు సౌకర్యవంతంగా రామాలయం వద్ద ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మున్సి పాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో దసరా ఉత్సవాలను ఘనంగా



నిర్వహిం చుకోవడానికి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేస్తు న్నామన్నారు.

మహంకాళి మాత ఆలయంలో యాగం

నవతెలంగాణ-చేగుంట

పట్టణ కేంద్రం మెదక్ రోడ్లో ఉన్న మహంకాళి మాత దేవాలయంలో శుక్రవారం మహా చండీయాగం పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహా చండీయాగానికి కావలసిన సామాగ్రిని ప్రజా సేవకుడు అయిత పరంజ్యోతి సమకూర్చారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. మహంకాళి మాత దేవాలయంలో అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ టెంపుల్ వద్ద దుర్గ మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా



పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా రంగాల్లో రాణించాలి

- గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



యువత క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో మర్కుక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించి, క్రీడా కారులను పరిచయం చేసుకుని కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో ముందుకు వెళ్లాలన్నారు. యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా యువత ముందుండాలని సూచించారు. మర్కుక్ ఎస్ఐ దామోదర్, జగదేవపూర్ చంద్రమోహన్, గ్రామస్తులు బాలరాజు, కృష్ణ, పోలీస్ సిబ్బంది సుభాష్, యువత గ్రామస్థులు, తదితరులున్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి గ్రామంలో 2025-2026 ఏడాదిలో జరగనున్న ఉపాధి హామీ పనుల పై సమీక్ష సమావేశాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఓ జయదేవ్ ఆచార్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో జరగనున్న పనులపై గ్రామసభ నిర్వహించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శివాజీ, క్వాలిటీ కంట్రోలర్ సంతోష్, ఈసీ పరశురాం, ఏపీఎం బాబురావు, పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్, ఐకెపీ సిబ్బంది, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలి

- ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-గజ్వేల్



ఎన్నో హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, పూర్తిస్థాయిలో ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అందించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ఆయన చాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పది నెలలు గడుస్తున్నా ఒకటి రెండు పథకాలు మాత్రమే అంతంతగా అమలవుతున్నాయని మిగతా 6 గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గజ్వేల్‌లో ఉన్న సమస్యలను, పెండిగ్ పనులను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణానికి చెందిన 24 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ బొజు రమాదేవి రవీందర్, భాగ్యరెడ్డి , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో చండియాగం

నవతెలంగాణ-మర్కుక్



దుర్గామాత దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో వెల్లి విరియాలని కాంగ్రెస్ సీనియర్ సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో రంగనాయక స్వామి ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద మర్కుక్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి రేఖా-చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చండియాగం పురోహితులు మాధవశర్మ కార్తీక్ శర్మ, స్వామి శర్మ, శశి పంతులు బృందంచే మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం చండి యాగంలోని అతిమ ఘట్టం పూర్ణాహుతి నిర్వహచారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మర్కుక్ మండలాధ్యక్షులు గుండా శ్రీనివాస్ గుప్త, మోహన్ రెడ్డి, మొర్సు భాస్కర్ రెడ్డి, సాయిరెడ్డి, మొర్సు కరుణాకర్ రెడ్డి, మాదవరెడ్డి, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్ గుప్తా, శేఖర్ గుప్తా, గోపాల్ రెడ్డి, బాపురెడ్డి, సాయిని మహేష్, సతీష్ గౌడ్ అకుల అనీల్, నాగిరెడ్డి, శ్రీకాంత్, ఉత్సవ కమిటీ నాయకులు, తదితరులున్నారు.

గ్రామీణ ప్రాంతాలకు ఏటీఎం సేవలు

- డీసీసీబీ చైర్మెన్ దేవేందర్ రెడ్డి

తెలంగాణ-కొండపాక





గ్రామీణ ప్రాంత ప్రజలకు ఏటీఎం సేవలు డీసీసీబీ ద్వారా అందిస్తున్నట్టు ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దుద్దెడ డీసీసీబీ బ్యాంక్ ఆవరణలో ఏటీఎం సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు డీసీసీబీ ద్వారా అన్ని రకాల సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కొండపాక మండలంలోని దుద్దెడ ప్రజల కోసం ఏటీఎం సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. ఏటీఎం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్, డీజీఎం విశ్వేశ్వర్, ఏజీఎం చంద్రశేఖర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ సుధారాణి, పీఏసీఎస్ సీఈవో రాజు, పీఏసీఎస్ డైరెక్టర్లు సురేందర్ రావు, అమరేందర్, నరసింహచారి, నాయకులు లింగారావు, తదితరులు ఉన్నారు.

గుడి నిర్మాణం కోరకు రూ.40వేలు ఆర్థిక సాయం

- మరో రూ.40 వేలు వార్షికోత్సవానికి విరాళం

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



సిద్దిపేట రూరల్ మండలం పుల్లూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం ప్రముఖ వ్యాపారవేత వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.40 వేలు శుక్రవారం ఇచ్చారు. దుర్గమ్మ తల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రజకుల కులదైవమైన శ్రీ మడేలేశ్వర్ స్వామి సహిత వార్షికోత్సవం సందర్భంగా రూ.40 వేలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దుర్గమ్మ తల్లి, మడేలేశ్వర స్వామి ఆశీస్సులు మన అందరి పై ఉండాలని కోరినట్టు తెలిపారు. ఆయనకు అంబేద్కర్ సంఘం, రాజక సంఘం వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కుంచం వెంకట్ యాదవ్, నరేష్ గౌడ్, కర్రే రాజు, కర్రె కనకరాజు, మంద యాదగిరి, కర్రె ప్రవీణ్, కర్రే రామగల్ల భాస్కర్,నర్సింలు, రాజు శ్రీనివాస్, రవి,స్వామి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత


నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణంలోని 12వ వార్డుకు చెందిన మాచర్ల బాలమల్లు కుమారుడు శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న చేర్యాల మండల మాజీ కో అప్షన్ సభ్యులు ఎండీ. ఖాజా శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ కాటం మల్లేశం, ఒగ్గు మల్లేశం, తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌కు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌గా నియమించబడ్డ కేడం లింగమూర్తికి శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో జాతీయ మాలమహానాడు, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండల కమిటీల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం మండల అధ్యక్షుడు బూరుగు కృష్ణస్వామి ఆధ్వర్యంలో ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, జిల్లా బాధ్యులు రావుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తలారి నరసయ్య, బందెల హరీష్ బాబు అక్కన్నపేట మండల అధ్యక్షులు యాస శ్రీనివాస్ హుస్నాబాద్ పట్టణ బాధ్యులు నోముల బాలయ్య, గడ్డం సదానందం, కేడం రాజు ,ఆరే శ్రీనివాస్, అక్కన్నపేట మండల బాధ్యులు గిరిమల్ల గిరిప్రసాద్, మాసం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

నవతెలంగాణ-తొగుట



మల్లారెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. శుక్రవారం మండలం లోని జప్తిలింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ చైర్మెన్ ఎన్నం మల్లారెడ్డి కుమారులు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలను పరామర్శించారు. సర్పంచ్‌గా, సొసైటీ చైర్మెన్‌గా ఆయన చేసిన సేవలు మరువలేమని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా అందరితో చనువుగా మెదిలే వారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన మర ణం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన జూపల్లి సత్తయ్య కుటంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడి పల్లి రాంరెడ్డి, మండల మాజీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, నాయకులు జానారెడ్డి, గోవింద రెడ్డి, పాత్కుల బాలేష్, ఎన్నం యాదవ రెడ్డి, పులిందర్ రెడ్డి, స్వామి గౌడ్, మంగలి బాలరాజు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల, కళాశాలలకు ఉచిత విద్యుత్

నవతెలంగాణ-గజ్వేల్





ప్రభుత్వం విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ అందించేందుకు నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలను, కళాశాలన్ని ఉచిత విద్యుత్ వెలుగులతో వెలుగిపోనున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల నిర్వాణకు ఇచ్చే అరకొర నిధుల్లో దాదాపు 30 శాతానికి పైగా విద్యుత్ బిల్లులు చెల్లింపులకు సరి పోతుంది. ప్రభుత్వం ఉచిత విద్యుత్ పంపిణీ నిర్ణయం ఇటీవల తీసుకున్నది. సిద్దిపేట జిల్లాలో 1.5 లక్షల మంది విద్యార్థు లు చదువుకుంటున్నారు. కొన్నింటికి ఇప్పటికే విద్యుత్తు కల`క్షన్ ఉండగా 100 వరకు పాఠశాలలకు సౌకర్యం లేదు. అన్ని విద్యాసంస్థలకు కలిపి ప్రస్తుతం నెలకు రూ. 20 లక్షల వరకు విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. దాదాపు 1.80 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇక నుంచి ఈ బిల్లులను ప్రభుత్వమే భరిస్తుంది. విద్యాసంస్థలకు విద్యుత్ పంపిణీ సమస్త ప్రత్యేక ఫోర్టలను రూపొందించింది. విద్యాసంస్థలు ఏ శాఖ పరిధి లోకి వస్తే ఆ శాఖ ఉన్నత అధికారికి పోర్టల్ లాగిన్ సదుపా యం కల్పించనున్నారు. శాఖ పరిధిలోని విద్యాసంస్థల వివ రాలు వెబ్ పోర్టల్‌లో చేర్చడం జరిగింది. ఇందులో తొలగిం చడం, సవరించడం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు.సంబంధించిన బిల్లులను విద్యాసంస్థలు చెల్లిం చకుండా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు ఆ శాఖకు వచ్చే బడ్జెట్ నుంచి ప్రతినెల విద్యుత్ సంస్థలకు చెల్లిస్తారు. ఇందుకు కావలసిన పోర్టల్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖతో అను సంధానం చేయనున్నది.

-జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు

ప్రాథమిక పాఠశాలలు-638, ప్రాథమికోన్నత-114, జడ్పీహెచ్ఎస్-228, కేజీబీవీలు-63, ఆదర్శ-14 పాఠశాలలున్నాయి. అదేవిధంగా మైనార్టీ గురుకులాలు 6, బీసీ 13, ఎస్టీ గురుకులాలు 1 ఉన్నాయి. ఇందులో భాగంగా కళాశాలలు వైద్య కళాశాల1, డిగ్రీ 7, జూనియర్ 20 వరకు ఉన్నాయి.

-విద్యుత్ బిల్లులు..

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు నెలకు రూ. 1,000 నుంచి రూ.1,500, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు నెలకు రూ. 3వేల నుంచి రూ. 8వేలు, గురుకులాలకు రూ.10వేలు, వైద్య కళాశాలకు రూ.20 వేలు వస్తున్నాయి.

ప్రయివేట్ పాఠశాలల బస్సులను పెండ్లిలకు ఇస్తే లైసెన్స్ రద్దు

- గజ్వేల్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రిస్టఫర్

నవతెలంగాణ-గజ్వేల్



ప్రయివేట్ పాఠశాలలకు చెందిన బస్సులను పెండ్లిలకు, ఇతర విహారయాత్రలకు అద్దెకిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రిస్టఫర్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాల బస్సులు కండిషన్ బాగా ఉండాలని సూచించారు. కొందరు పెళ్లిలకు స్కూల్ బస్సులు ఇస్తున్నారని తన దృష్టికి వచ్చినట్లు చెప్పారు. స్కూల్ బస్సులు పాఠశాలలకు పరిమితం చేయాలని పెళ్లిళ్లకు, విహారయాత్రలకు ఇచ్చినట్లు సమాచారం వచ్చిన వెంటనే కఠిన చర్యలతో పాటు పాఠశాల గుర్తింపును రద్దు చేస్తామన్నారు. అదేవిధంగా లారీల ఓవర్ లోడ్‌తో తీసుకపోతే లైసెన్సులు ప్రాస్యూషన్ చేస్తా మని హెచ్చరించారు. కారులో ప్రయా ణించినప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని సూచించారు. రోడ్డుకు అనుగుణంగా ప్రయాణం చేయాలని ఎక్కువ స్పీడ్ వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. రాజీవ్ రహదారిపై ప్రయాణం చేసే వాహనదారులు స్పీడ్‌ను గమనించి ప్రయాణం చేయాల న్నారు. గత ఏడాది కాలం గా అనేక ప్రమాదాలు జరిగినట్లు పేర్కొన్నారు. ఉద్యోగం, వ్యాపారం ఇతర ప్రాంతాలకు పనిపై వెళ్లినప్పుడు వాహనదారులు వేగంగా ప్రయాణించవద్దని ఇంటి వద్ద తమ కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని ప్రయాణం చేయాలని సూచించారు.

ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గత మూడు రోజులుగా హనుమకొండ హంటర్ రోడ్డులోని తన నివాసంలో అమ్మవారికి మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మి కాంతారావు, కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలకు అత్యంత ప్రాధాన్యతగా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా.. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని, జగన్మాతను కోరుకున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు మహిళలకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తాయని, అమ్మవారి శక్తిని గుర్తు చేస్తాయని అన్నారు. ప్రజలకు ఆయన దసరా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

ఏజీపీగా నియమితులైన రఫియోద్దీన్‌ను సన్మానిచ్చిన పూజల హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా నూతనంగా నియమితులైన రఫియొద్దీన్‌ను సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, కక్షీదారులకు వారధిగా ఉండి, సత్వర న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు.రఫియొద్దీన్ మాట్లాడుతూ.. ఏజీపీ పదవి రావటానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖకి, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు, అజ్మత్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత దర్శనం

-మాజీ ఎంపీపీ , జెడ్పీటీసీ రామచంద్రం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాతను మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ జెడ్పీటీసీ రామచంద్రం యాదవ్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అమ్మవారి దయతో ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆంక్షాక్షిం చారు. అనంతరం శారావలి మాత ఉత్స వ సేవా సమితి సభ్యులు వారిని శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేతి నరేందర్ రెడ్డి, బేతి మధుసూదన్ రెడ్డి, ముమ్మడి దొడ్డచారి, భాను ప్రకాష్ రెడ్డి, వెంకటేష్, స్వామి, తరుణ్ తదితరులున్నారు.

నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

-కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట




దసరా పండుగ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలను కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటున్నానని, శమీ పూజ చేసి, జమ్మి ఆకును బంగారంగా భావించి, అలాహ్ బలయ్ చేసుకొని సంతోషంగా చేసుకునే పండుగ అన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను సంతోషంగా చేసుకోవాలని కోరారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

-కుమారుడు గొట్టం హనుమంతు రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన చాకలి రంగవ్వ నిరుపేద కుటుంబానికి రావురుకుల గ్రామానికి చెందిన గొట్టం రంగారెడ్డి అంజ మ్మ జ్ఞాపకార్థకంగా వారి మనమరాలు సంయుక్త శ్రీజ శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఏటా దసరాకు నిరుపేద కుటుంబాలకు రంగారెడ్డి అంజమ్మ జ్ఞాపకార్థకంగా ఆర్థిక సాయం అందజేస్తామని అన్నారు. మీరు వెంట రాంపూర్ మాజీ సర్పంచ్ బీక్షపతి, గొట్టం హనుమంతు రెడ్డి ఉన్నారు.

రతన్ టాటా మృతి తీరనిలోటు

-బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షులు మోహన్

-భారత రత్న ప్రకటించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి



రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని, దేశం ఒక గొప్ప పారిశ్రామికవేత్తను కోల్పోయిం దని బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుళ్ల మోహన్ శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. దేశం గర్వించే వ్యాపార శిఖరం, గొప్ప మేధావిగా ఎన్నో కొత్త ఆవిష్కరణలకు సృష్టికర్తగా, కోట్లాది మంది యువతకు ఉపాధి కల్పించి సృజనాత్మకతను వెలికి తీసిన గొప్ప పారిశ్రామికవేత్తని కేంద్ర ప్రభుత్వం రతన్ టాటాకు భారతరత్న ప్రకటించాలని మోహన్ విజ్ఞప్తి చేశారు.

మహిషాసురవర్ధినిగా దుర్గామాత దర్శనం

నవతెలంగాణ-రాయపోల్

తొమ్మిదో రోజు మహిషాసురవర్ధినిగా దుర్గామాత భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయం, పాపమ్మ గడ్డ దుర్గమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మహిషాసురవర్ధిని వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిషాసురవర్ధిని సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన, యజ్ఞం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకుంటున్నారు.



యువత భావితరాలకు ఆదర్శంగా నిలవాలి

నవతెలంగాణ-తొగుట



భావితరాలకు యువత ఆదర్శంగా నిలవాలని మిరుదొడ్డి ఎస్ఐ బోయిని పర్శ రాములు సూచించారు. శుక్రవారం మండలంలోని గుడికందుల గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా గ్రామ యువకులకు బతుకమ్మ దసరా పండగ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా మిరుదొడ్డి ఎస్ఐ, విశిష్ట అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ యూవకులు మంచి అలవాట్లను అలవార్చుకొని అందరికి ఆదర్శనంగా ఉండాలని కోరారు. సమాజంలో మంచి పేరు తెచ్చుకొని, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. గ్రామంలోఆటలపోటీలు నిర్వహించడం వల్ల పండగ వాతవరణం నెలకొందని హర్షం వ్యక్తం చేశారు. యూవకులు క్రీడా నైపుణ్యాన్ని పెంపోదిచుకొని గ్రామ, మండలం జిల్లా రాష్ట్ర స్థాయిలో రానించి, గ్రామనికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. సమాజం మార్పు రావాలంటే యూవత ముందు ఉండి మార్పు తీసుకురావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ నరేష్, మధు, గ్రామ యూవజన నాయకులు చెంద్ర రెడ్డి, యు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, బి. అనిల్, సాగర్ రెడ్డి, వి. సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లో రూ. 2 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరుపేదలు పలు రకాల వ్యాధులతో బాధ పడుతుండగా, వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం తన దృష్టికి తీసుకురావడంతో, వెంటనే సీఎంఆర్ఎఫ్ (రూ.2 లక్షలు) చెక్కులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. చేర్యాల మండలంలో ఆర్జునపట్ల గ్రామంలో డప్పు బాల్ లింగం, రాజమ్మ, మద్దూరు మండలంలో మద్దూరు మండల కేంద్రంలో యాసిన్ , వల్లంపట్ల గ్రామంలో గుండేగొని అంజయ్య, ధూళిమిట్ట మండలంలో చెల్మితండాలో జాటోతు నవీన్, కూటిగల్ చేవెళ్ల రాజులకు మంజూరైన చెక్కులను బాధితులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, మండల కార్యదర్శి బూర్గు శంకర్, పీఏసీఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, తాజా మాజీ ఎంపీటీసీ నమ్ముకు, కాంగ్రెస్ మండలం మహిళా అధ్యక్షురాలు గుండె గొని లలిత మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు షౌకత్ అలీ, ప్రకాష్, చందర్, జాటోతు వినోద్, బాలరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసి అహ్మద్, బోయిని లక్ష పల్లి సత్యనారాయణ, ఎండి నవీద్ , కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార పంపిణీ

- ఘనంగా లయన్ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ నాలుగో ఏడాది 104 రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ గోలి సంతోష్ మాట్లాడుతూ.. మానవసేవే మాధవసేవ అని ప్రతిరోజు ప్రభుత్వ దావఖాన వద్ద రోగులకు వారి బంధువులకు అల్పాహారం అందజేయడం జరుగుతుందని అలాగే ఈరోజు ప్రముఖ సంఘ సేవకుడు, రాజకీయవేత్త లయన్ దుర్గా ప్రసాద్ జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అల్పాహారంతో పాటు పండ్లు ,బ్రెడ్ అందజేయడం జరిగిందని దుర్గాప్రసాద్ సేవలు అభినందనీయమని అన్నారు. తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్న లయన్ దుర్గాప్రసాద్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దసరా పండుగను ప్రశాంతంగా చేసుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు



దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు అంతా కలిసి మెలిసి చేసుకునే గొప్ప పండుగ దసరా పండుగ అని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

నవతెలంగాణ-మర్కుక్



దసరా పండుగ సందర్భంగా మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా చేసుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట చేరి సామూహికంగా సంబురాలు చేసుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.

అంగన్వాడీలకు బొమ్మలు అందజేత

నవతెలంగాణ-మిరుదొడ్డి



అక్బరుపేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో ఉన్న 4 అంగన్వాడీల్లోని పిల్లలకు విద్య అవగాహన కోసం కావాల్సిన బొమ్మలను బొమ్మెర సురేష్ తన సొంత ఖర్చు రూ.10 వేలు పెట్టి అంగన్వాడీ టీచర్లు బస్వరాని, భూలక్ష్మీ, కవిత,కల్పనలకు శుక్రవారం అందజేశారు. గతంలో అంగన్వాడీలకు రూ. 20 వేలు పెట్టి సౌండ్ బాక్స్‌లు కూడా అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు కావాల్సిన బొమ్మలను అడగగానే ఇచ్చినందుకు ఆయనకు టీచర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. గ్రామంలో పిల్లలకు ఎటువంటి సాయం కావాల్సిన చేస్తా అన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్తు ఇచ్చే బాధ్యత టీచర్ల పై వారి తల్లిదండ్రులపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అయితం శ్రీనివాస్, సన్నిత్, దండు ప్రశాంత్ బక్కి నవీన్ ఉన్నారు.

సీఎం ప్రకటన పట్ల హర్షం

నవతెలంగాణ-నంగునూరు: బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించాలని ఆదేశాలిచ్చిన సీఎం ప్రకటన పట్ల బీసీ సెల్ నంగునూరు మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజుల్లో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తీసుకున్న నిర్ణయం పట్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయంగా అవకాశం కల్పిస్తూ సామాజిక న్యాయం దిశగా పాలన కొనసాగి స్తున్న సీఎం రేవంత్ రెడ్డికి బీసీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుంద న్నారు.బీసీ కులగణన తర్వాత జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

దసరా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలి

- మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్



నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి ఏటా మాదిరిగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో దసరా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రజలు సహకరించాలన్నారు. దసరాకు కావలసిన ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తి చేస్తున్నారన్నారు. గజ్వేల్‌లో మాంకాలమ్మ టెంపుల్ వద్ద దసరా జంబి ఏర్పాట్లను చేస్తున్నట్టు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న సాగర్ కాలనీ నిర్వాసితులు వారి వారి గ్రామాల్లో దసరా ఉత్సవాలకు ఏర్పాటు చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. దసరా పండుగ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సుభాష్ చంద్రబోస్, నక్క రేగొండ, రాజ్ కుమార్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 12 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన బాలమణికి రూ. 34,500 సీఎం సహాయ నిధి చెక్కును మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ జెడ్పీటీసీ రామచంద్రం యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్యలు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, మల్లేశం, కనకరాజు, దయానంద్, యాదయ్య, పోచయ్య, తదితరులున్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో దేవి శరన్న నవరాత్రుల్లో భాగంగా నవయుగ యూత్ అసోసియేషన్ ది రాక్ స్టార్, యూత్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత, మహంకాళి అమ్మవారిని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. అమ్మవారి దయతో గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరు అమ్మవారి సేవకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి రెడ్డి, ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షుడు రజనీకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు స్వామి, విద్యార్థి విభాగం నాయకులు మల్యాల నరేశ్ , రెడ్డి సంఘం సభ్యులు దామోదర్ రెడ్డి, దశమంత రెడ్డి, నవయుగ యూత్, ది రాక్ స్టార్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు దసరా పండుగను ఘనంగా నిర్వహిం చుకోవాలని. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అజీజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలకు పండగ సంబంధించిన బతుకమ్మ చీరలు అందించగా ఈ ప్రభుత్వం వాటిని మర్చిపోయిందని అన్నారు. గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారని శనివారం దసరా పండుగ కూడా ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

ఆరడుగుల అమ్మవారి రూపం మహా అద్భుతం

నవతెలంగాణ-గజ్వేల్



దుర్గాదేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని ఆరడుగుల అమ్మవారి చిత్రాన్ని ఆవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో శుక్రవారం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు రామకోటి రామరాజు ఆవిష్కరించి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ వారి ఆశీస్సులు అందరికీ కలగాలని రామకోటి సంస్థ కోరుకుంటుందన్నారు. భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. అనంతరం దేవీ నవరాత్రి ఉతవాల భాగంగా దుర్గామాతను కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.

రిజిస్ట్రేషన్‌కు సహకరించిన దాతకు సన్మానం



నవతెలంగాణ-నంగునూరు

నల్లపోచమ్మ యూత్ రిజిస్ట్రేషన్‌కు సహకరించిన దాత చింతల కిష్టయ్యను శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన నంగునూరు నల్లపోచమ్మ దేవాలయం వెళ్లే దారిలో సినిమా టాకీస్ వద్ద నివాసం ఉండే యూత్ సభ్యుల కోరిక మేరకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల కిష్టయ్య స్వంత ఖర్చులతో నల్లపోచమ్మ యూత్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్‌ను చేసి కాలనీ యూత్ సభ్యులకు పత్రాలను అందజేశారు. యూత్ సభ్యులు కృతజ్ఞతతో కిష్టయ్య ను ఘనంగా సన్మానించారు.

సద్దుల బతుకమ్మతో గ్రామాల్లో పండుగ వాతావరణం





నవతెలంగాణ-మిరుదొడ్డి

సద్దుల బతుకమ్మ పండుగతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మగా పేర్చి బతుకమ్మ ఆటలు ఆడుతూ సంతోషాన్ని పంచుకున్నారు. పలు మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని గ్రామాల్లో అధికారులు పండుగ చేయడంతో మహిళలు నూతన వస్త్రాలను ధరించి గ్రామాల్లో బతుకమ్మ ఆటలు ఆడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు అన్ని గ్రామాల్లో సంతోషంగా చేసుకున్నారు. పూలతో దైవాన్ని పూజించే సంస్కృతి మనదని అలాంటి పూలని ఒకచోట పేర్చి బతుకమ్మగా కొలవడం తెలంగాణ సంస్కృతికే అద్దం పడుతుందన్నారు. బతుకమ్మ సంబరాల అనంతరం పోయి రావమ్మ బతుకమ్మ అంటూ చెరువుల్లో నిమజ్జనం చేశారు. బతుకమ్మ నిమజ్జన అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

ఆలయానికి విరాళం అందజేత




నవతెలంగాణ-మద్దూరు


మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో సీతారామ శత రుద్రేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆలయ చైర్మెన్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ శనిగరం సత్యనారాయణ రూ.1,01,116ల విరాళాన్ని ఆలయ అర్చకుడు మల్లావజ్జుల చంద్రశేఖర్ శర్మకు శుక్రవారం అందజేశారు. ఆలయ అభివృద్ధికి విరాళాన్ని అందజేసిన శనిగరం సత్యనారాయణను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీపతి రెడ్డి, పాతూరు జితేందర్ రెడ్డి, కొమ్మూరి శ్రీనివాస్ రెడ్డి, శనిగరం కనకయ్య, శనిగరం బాల రాజు, కవ్వం భాస్కర్ రెడ్డి, బద్దిపడగ నవీన్ రెడ్డి, చిలువేరు ఉత్తరయ్య, మోకు కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

చెడుపై మంచి గెలుపే 'విజయ దశమి'

- నేడు దసరా పండుగ
- వైభోవపేతంగా దేవి నవరాత్రోత్సవాలు
- విజయదశమిలో ప్రత్యేకతగా శమీ పూజ







నవతెలంగాణ-బెజ్జంకి

చెడు మీద మంచి గెలుపు గుర్తుగా విజయదశమి పండుగను ఉత్సాహంగా ప్రజలు చేసుకుంటారు. మానవళి తనలోని కామ, క్రోధ, మధ, మత్సర, మోహ, లోభ, స్వార్ధ, అన్యాయ, అమానవత, అహంకారమనే పది దుర్గుణాలను ఈ శరన్నవరాత్రుల్లో తొలగించుకోవడానికి ఆధ్యాత్మికంగా ఉత్తమైన మార్గం. నవరాత్రులు దుర్గ పూజ చేసి పదో రోజు నిర్వహించుకునేది విజయదశమి.

విజయదశమి..

రాముడు రావణునిపై గెలువడం..పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజుగా విజయదశమి చరిత్ర చెబుతోంది. రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆచారంగా వస్తోంది. దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధము చేసి వధించి విజయాన్ని పొందిన 10వ రోజును ప్రజలంతా సంతోషముతో విజయదశమి పండగ చేసుకుంటున్నారు.

మహిషాసుర వధ..

బ్రహ్మదేవుని వరాల వలన వర గర్వితుడైన మహిషాసురుడు దేవతలతో యుద్ధం చేసి ఓడించి ఇంద్ర పదవిని చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకోవడంతో మహిషునిపై రగిలి క్రోధాగ్నిగా మారింది. త్రిమూర్తుల తేజం కేంద్రీకృతమై స్త్రీ రూపమై జన్మించింది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు, వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహం వాహనంగా ఇచ్చారు. సర్వదేవతల ఆయుధాలు సమకూర్చుకుని మహిషాసురుని సైన్యంతో తలపడి యుద్ధాన్ని చేసింది. మహిషాసురుని తరపున యుద్ధానికి వచ్చిన ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో తలపడింది.

శమీ పూజ..

యుద్ధములో దేవి వాహనం సింహం శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషిరూపము, సింహరూపము, మానవ రూపంతో జరిగిన భీకరపోరులో చివరకు మహిషిరూపములో దేవిచేతిలోహతుమయ్యాడు. ఈ విధంగా అప్పటి నుంచి మహిషుని సంహరించి విజయం సాధించడంతో విజయదశమి(దసరా)పర్వదినంగా కోలుస్తున్నారు. విజయదశమిన శమీ పూజ నిర్వహిస్తారు. శమి అంటే పాపాల్ని, శత్రువుల్ని నశింపజేసేది. పంచ పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్ళే ముందు తమ ఆయుధాలని శమీ చెట్టుపై పెడతారు. సామాన్యులతో పాటు యోగులు నవరాత్రులలో అమ్మవారిని పూజిస్తారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీ కొండపోచమ్మ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన పుల్లమ్మగారి బాలమణి, యాట దినేష్రాగుల రాములు (గర్కగుడ్డం) దవాఖాన అధిక ఖర్చుల నిమిత్తం కొండపోచమ్మ మాజీ చైర్మెన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకోనిపోగా గజ్వేల్ ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి మాజీ ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారులకు పుల్లమ్మగారి బాలమణి రూ. 37వేలు, యాట దినేష్ రూ. 60వేలు, రాగుల రాములు రూ.20వేలు, మంజూరు అయినా చెక్కులను కొండపోచమ్మ మాజీ చైర్మెన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భాస్కర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి మధు మాజీ ఉప సర్పంచ్ కాదుర్ల రాజు వార్డు సభ్యులు ఈరమైన దేవేందర్, గోదల భాస్కర్ రెడ్డి పోకల రాంచంద్రం, తలారి దుర్గయ్య, కుకునూరి నరేష్, బరిగే రాజు, పి.బాబు తదితరులు పాల్గొన్నారు

దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మహంకాళి ఆలయం వద్ద పురోహితులు నంద బాల శర్మ, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి మాట్లాడుతూ.. అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఏడాది నిర్వహించే విజయదశమి ఉత్సవాలు గజ్వేల్‌లోని మహంకాళి ఆలయం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. సీతారామ ఉమామహేశ్వర ఆలయం నుంచి ఊరేగింపుగా మహంకాళి అమ్మవారి ఆలయానికి చేరుకొని ఆలయం వద్ద జమ్మి చెట్టుకు పూజ నిర్వహించి అనంతరం రావణ దహన నిర్వహిస్తామన్నారు. ఈసారి ప్రత్యేకంగా రాముడు, ఆంజనేయుడు విగ్రహాల ఊరేగింపుతో మహంకాళి అమ్మవారి దేవాలయం వరకు వచ్చి రావణ దహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని, మహంకాళి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సందీప్, కొమురవెల్లి ప్రవీణ్, ఉత్తునూరి సంపత్, చాపత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిద్దన్నపేటలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమాత అమ్మవార్లను మాజీ మార్కెట్ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, నిర్వాహకులు ,యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభోవపేతంగా మహా చండిహెూమం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని దాచారం ఎస్సీ కాలనీలో ఏరాటుచేసిన దేవి నవరాత్రోత్సవాల్లో దుర్గాదేవి శుక్రవారం మహిషాసుర వర్ధిని అలంకరణతో దర్శనమిచ్చారు. మండపం వద్ద నిర్వహకులు మహా చండిహెూమం వైభోవపేతంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ దంపతులు కనగండ్ల కవిత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కాలనీ వాసులు హజరయ్యారు.

ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం

-చండీ హెూమంలో పాల్గొన్న ప్రతాప్ రెడ్డి దంపతులు

నవతెలంగాణ-వర్గల్



ప్రసిద్ధ వర్గల్ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహెూ త్సవాల్లో భాగంగా శుక్రవారం అష్టోత్తర శతకలశాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది . ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మెన్, బ్రహ్మశ్రీ , యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అలాగే అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హెూమం, అలంకరణ, ప్రత్యేక పూజలు, తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు . కాగా వేద పండితులు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన 108 కలశాలలో సుగంధ ద్రవ్యాలతో నింపి స్థాపన అనంతరం కలశపూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల మధ్య తన్మయత్వంతో చేసిన భక్తుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్వదిన సందర్భంగా క్షేత్రానికి విశేష సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు .

దుర్గాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తొగుట



కాన్గల్ గ్రామంలో మూల గుండు దుర్గాభవాని అమ్మవారి 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మహ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీటీసీ పిట్ల సత్తయ్య, స్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు చంద్ర శేఖర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్నా శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



శుక్రవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో వివిధ సంఘాల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, దుర్గామాత దాయతో రాష్ట్రంలో పాడి పంటలు విరివిగా పండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు ఆయూరారోగ్యంతో చల్లగా ఉండేలా దివించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్య క్షుడు సంతోష్, నాయకులు పంది రాజు, నర్సింలు, బెజమైన రాములు, నర్సింలు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ వాడలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని పోచమ్మ వాడలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు శుక్రవారం మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి మండపం ముందు కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోజు సుధారాణి, పోతుల తిరుమల, జాల కాంతవ్వ, చెవుల లక్ష్మి, జాల వాణి, బోజు రాధిక, మహిళలు, పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మాజీ వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-తొగుట



మండలంలోని కాన్గల్ గ్రామంలో వివిధ పార్టీల నాయకులతో కలిసి దుర్గామాతను మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. దుర్గామాత దాయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. దుర్గామాత ప్రజలను చల్లంగా చూడాలని కోరారు. దర్శించుకున్నా వారి లో బాసిరెడ్డి రాం భూపాల్ రెడ్డి, పిఏసీఎస్ డైరెక్టర్ శ్రీధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దోమల కొమురయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు చంద్ర శేఖర్ గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి దందాను ప్రోత్సహిస్తుందెవరు..?

- చెరువులు, అడవుల నుంచి మట్టి తరలింపు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రాంతంలో కొంతకాలంగా అక్రమార్కులు మట్టి దందాను కొనసాగిస్తున్నారు. మట్టి దందా చేస్తున్న వారి వెనుక ఎవరు ప్రోత్సహిస్తున్నారని తెలియడం లేదు. చెరువు కుంటలు కాకుండా ఆటవి ప్రాంతంలో సైతం మట్టిని రాత్రి వేళలో తవ్వకపోతున్నారు. రెవిన్యూ, ఫారెస్ట్ అధికారుల అనుమతులు ఉన్నాయా..? అనే అనుమానం కలుగుతున్నాయి. చెరువు కుంటల నుంచి పెద్ద ఎత్తున మట్టి తరలి పోవడంతో అవి గుంతలుగా మారి ప్రమాద గుంటలుగా మారుతున్నాయి. ఈ మధ్యన గజ్వేల్ సమీపంలో ఉన్న ఆటవి ప్రాంతంలో మట్టిని రాత్రి వేళలో అక్రమార్కులు టిప్పర్ల ద్వారా తరలించకపోతున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మట్టి దందా జోరుగా జరుగుతుంది. కొన్నిచోట్ల ఇటుకల తయారీకి, మరి కొన్నిచోట్ల రోడ్ల మరమ్మతులు పేరిట అక్రమార్కుల ద్వారా మట్టి కొనుగోలు చేస్తున్నారు. టిప్పర్ మట్టి రూ.2 వేల నుంచి రూ.3,500 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఒక నెలలో దాదాపు 5వేల ట్రిప్పులకు పైగా తవ్వకపోతున్నారు. దీంతో మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతుంది. అధికార పెద్దలతో అధికారులకు చెప్పించుకుని మట్టిని తరలించకపోతున్నారు. సుమారు నెలకు రూ.85 లక్షల నుంచి రూ.కోటి వరకు చేతులు మారుతున్నట్లు చర్చ జరుగుతుంది. కొందరికి నేరుగా ముడుపులు అందుతున్నట్లు సమాచారం. సిద్దిపేట, గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేపూర్, దుబ్బాక, చేర్యాల, కొండపాక, కుక్కునూరు పల్లి, కొమరవెల్లి, మర్కుక్ మండలాల్లో పెద్ద ఎత్తున మట్టి దందను కొనసాగిస్తున్నారు.



గజ్వేల్ ప్రాంతంలో పాండవుల చెరువు, ఊర చెరువు, ఎర్రగుంట, పటేల్ కుంట, క్యాసారం, ముత్రాజ్పల్లి చెరువులు ఇప్పటికే దెబ్బతిన్నాయి. గజ్వేల్ పట్టణ శివారులో నిత్యం జేసీబీలు తవ్వకాలు కొనసాగుతాయి. అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారు అంటే పెద్దల హస్తం ఉందని చెప్పాలి. చాలా చెరువులు తవ్వకాల మూలంగా ప్రమాదంగా మారాయి. చెరువుల మట్టిని విక్రయించుకొని కొందరు కాసులు సమకూ ర్చుకుంటున్నారు. మరికొందరు మట్టి దందను వెనుక ఉండి జేబులు నింపేసుకుం టున్నారు. నీకింత నాకింత అన్నట్టు మట్టి దందా గజ్వేల్ ప్రాంతంలో కొనసాగుతుంది.

ఇటుకల వ్యాపారుల దందా నేపథ్యంలో...

సిద్దిపేట జిల్లాలో ఇటుకల వ్యాపారుల దందా నేపథ్యంలో పెద్ద ఎత్తున గ్రామాల చెరువుల నుంచి మట్టిని తీసుకపోతున్నారు. రైతులు వేసవిలో మట్టిని చెరువుల నుంచి పొలాలకు తరలిస్తుండగా దీని అడ్డం పెట్టుకొని అక్రమార్కులు మట్టి దందలు కొనసాగిస్తున్నారు. చెరువుల కింద ఉన్న శిఖం భూముల నుంచి మట్టిని తీసుకపోతున్నారు. ఇక ఫారెస్టులో అడ్డు అదుపు లేకుండా మట్టిని తరలిస్తున్నారు. ఫలానా అడవి అని పేరు లేకుండా అన్ని అడవుల నుంచి మట్టి తరలిపోతుంది. దీంతో అడవి ప్రాంతం పూర్తిగా గుంతల మయంగా మారిపోయి మూగజీవాలకు ప్రమాదంగా మారుతున్నాయి. చెరువులు పూర్తిగా స్వరూపం కోల్పోతున్నాయి. అదేవిధంగా మెదక్ జిల్లా పరిధిలో ఉన్న గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో శివారు ప్రాంతంలో ఉన్న అటవీ ప్రాంతం నుంచి మట్టి పెద్ద ఎత్తున తరలిపోతుంది. సమీపంలో వెంచర్లు, పరిశ్రమలు ఈ మట్టిని తరలిస్తున్నట్లు స్థానికులు చెప్తున్నారు. సంబంధించిన శాఖ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఓట్ల కోసం లౌకికవాదం పేరిట విమర్శలు

-యాంత్రిక జీవితంలో సనాతన ధర్మమే రక్షణ

- విద్యాధరిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం

-బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

నవతెలంగాణ-వర్గల్

దేశంలో ఓట్ల కోసం లౌకికవాదం పేరిట సనాతన ధర్మాన్ని విమర్శించడం పరిపాటిగా మారిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా వర్గల్ విద్యాధరి క్షేత్రాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హిందూ సమాజం జాగృతం కాగా, లౌకికవాదుల చర్యలను అడ్డుకోవడానికి మరింత చైతన్య వంతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా యువత యాంత్రిక జీవనానికి లోనై ధర్మం పట్ల ఆకర్షితులవుతుండడం శుభ పరిణామం కాగా, ధర్మాన్ని పరిరక్షిస్తే అది మనల్ని కాపాడుతుందని తెలిపారు. దేవి నవరాత్రుల పర్వదిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఉపవాస దీక్షలో ఉండగా, ప్రతి ఒక్కరూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ పుణ్యకార్యాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు అలాగే కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్గల్ విద్యాధరి క్షేత్రం అద్భుతంగా ఉందని, అలాగే వర్గల్ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతమని, దేవి ఉపాసకులు, క్షేత్ర వ్యవస్థాపక చైర్మెన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ప్రధాన క్షేత్రాలకు దీటుగా వర్గల్ క్షేత్రం రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు. కాగా మొదటగా ఆయన కుటుంబ సభ్యులకు అర్చకులు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా బీజేపీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

